# మహిళలను వేధిస్తే సహించేదే లేదు..

### మొదటి పేజీ తరువాయి

మహిళలను వేధిస్తే సహించే ప్రసక్తే లేదని మంత్రి సీతక్క కీలక హెచ్చరిక జారి చేసింది. మాదాపూర్ టెక్ మహీంద్రా లెర్నింగ్ వరల్డ్ లో తెలంగాణ సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్ వర్కింగ్ నిర్వహించిన వార్షిక లీడర్ షిప్ కాన్క్లేవ్ 2024లో పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళల పట్ల చిన్న చూపు చేసే మనస్తత్వం ఉందని అందువల్లనే మహిళలు వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఉన్నత స్థానాల్లో ఉన్న స్త్రీలు తోటి మహిళలకు తగిన ప్రోత్సాహం అందించాలని సూచించారు. పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పని ప్రదేశంలోనే మహిళలకు రక్షణ లేకుంటే ఇంకా వారెక్కడ సురక్షితంగా ఉంటారని ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలు నగరాలకే పరిమితం కాకూడదని.. గ్రామీణ పారిశ్రామికవేత్తలుగా ఎదిగినప్పుడే సమాజంలో మహిళలకు విలువ పెరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు పరిశ్రమల స్థాపనకు ఆమె పిలుపునిచ్చారు. దీంతో మరింత ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

# ఎదురుదాడి చేస్తే భయపడను.. తాటతీస్తా.. సీఎం చంద్రబాబు వార్నింగ్

### మొదటి పేజీ తరువాయి

2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ఇవాళ (శుక్రవారం) ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

177 ఏళ్ల నాటి సిపాయిల తిరుగుబాటును గుర్తు చేసిన జగన్ అంటూ..

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనివిధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. జగన్ సభలకు డ్వాక్రా మహిళలను లాక్కుని వచ్చేవారని ఆరోపణలు చేశారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి ఉండేదని తెలిపారు.

కూతురి ముచ్చట తీర్చిన పవన్ కళ్యాణ్.. ఏం చేశారంటే

'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు" అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

# ఓటుకు నోటు కేసులో సుప్రీం కీలక నిర్ణయం..

### మొదటి పేజీ తరువాయి

పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హెూంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

రేవంత్‌కు కీలక సూచనలు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విధితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

# మూడు రాష్ట్రాలను కోరిన సుప్రీంకోర్టు

### మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ : ఇటీవల దేశ రాజధానిలో ఢిల్లీలోని కోచింగ్ సెంటర్లో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించడానికి ఏర్పాటు చేసిన కమిటీకి సహాయం చేయాలని, ఇప్పటివరకూ అటువంటి సంఘటనలను నివారించడానికి తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను శుక్రవారం సుప్రీంకోర్టు కోరింది. ఇటీవల ఢిల్లీలోని ఓల్డ్ రాజిందర్ నగర్‌లోని రావూస్ కోచింగ్ సెంటర్‌లోని వరద పోటెత్తడంతో ముగ్గురు ఐఏఎస్ విద్యార్థులు మృతి చెందారు. ఆ సమయంలో కోచింగ్ సెంటర్ల నిర్వహణపై సుప్రీంకోర్టు మండిపడిన సంగతి తెలిసిందే. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకట్రమణి సుప్రీంకోర్టుకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా ఇటువంటి సమస్యలు తలెత్తవచ్చని కోర్టు గమనించింది. ఈ కమిటీ పాన్ ఇండియా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా జరిగే ఘటనలపై దృష్టి సారించనుందని సుప్రీంకోర్టు తెలిపింది. ఢిల్లీలో జరిగిన సంఘటనలు జరగకుండా నివారించేందుకు, ఏకరీతిన కార్యక్రమాలు అమలు చేసేందుకు వీలుగా ఈ ప్రత్యేక కమిటీకి సహాయం చేయాలని న్యాయమూర్తులు సూర్యకాంత్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం మూడు రాష్ట్రాలను ఆదేశించింది. కాగా, ఓల్డ్ రాజేందర్ నగర్‌లో కోచింగ్ సెంటర్లలో విద్యార్థులు మృతి చెందడం దురదృష్టకమరమని సుప్రీంకోర్టు తెలిపింది. గతంలో ఈ కేసుపై విచారించిన సుప్రీంకోర్టు 'కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్లు'గా మారాయని మండిపడిన సంగతి తెలిసిందే. కోచింగ్ సెంటర్లు భద్రతా ప్రమాణాలు, సరైన వెంటిలేషన్, భద్రతా మార్గాలు కలిగి ఉండాలని సుప్రీంకోర్టు సిఫార్సు చేసింది.

# క్షమించరాని నేరం చేశారు.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు: సీఎం

### మొదటి పేజీ తరువాయి

అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్నింగ్ ఇస్తున్నారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివరిస్తూనే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. 'నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోను. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో.. తిరుమలలో దర్శనాలు, భోజనాలు సరిగా లేవు. క్షమించరాని నేరం చేశారు. వదిలిపెట్టేది లేదు. తిరుమలలో సంపూర్ణ ప్రక్షాళన మొదలుపెట్టాం.' అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

పాలన గురించి వారిని అడగాలా..

'ఏమీ తెలియని నా పాలన గురించి మాట్లాడుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసుకోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడు. రూ.320 కే కిలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచించవద్దా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

# రోడ్‌షోతో ఎన్నికల ప్రచారానికి కేజ్రీవాల్ షురూ

### మొదటి పేజీ తరువాయి



చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారంనాడు శ్రీకారం చుట్టారు. యమునానగర్‌లోని జగాధరి అసెంబ్లీ నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం 11 జిల్లాల్లో 13 ర్యాలీల్లో కేజ్రీవాల్ పాల్గొనున్నారు. హర్యానాలోని 90 నియోజకవర్గాలకు 'ఆప్' సొంతంగానే పోటీ చేస్తోంది.

సీతమ్మలా నేనూ అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నా

సీఎం పదవికి రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లడం ద్వారా తాను "అగ్నిపరీక్ష'కు సిద్ధమైనట్టు కేజ్రీవాల్ ఇటీవల తన రాజీనామా అనంతరం వ్యాఖ్యానించారు. "నేను అగ్నిపరీక్షకు సిద్ధమయ్యాను. రాముడు 14 ఏళ్ల అరణ్యవాసం ముగించుకున్నప్పుడు సీతమ్మ తల్లి అగ్నిపరీక్షను ఎదుర్కొంది. అలాంటి పరీక్షనే ఇవాళ నేను ఎదుర్కొంటున్నాను. కేజ్రీవాల్ నిజాయితీపరుడు కాదని ప్రజలు అనుకుంటే నాకు ఓటు వేయవద్దు. కానీ నేను నిజాతీపరుడని విశ్వసిస్తేనే ఓటు వేయండి. ఢిల్లీ ప్రజలు తిరిగి ఎన్నుకున్నప్పుడే సీఎం పదవి చేపడతాను" అని కేజ్రీవాల్ తెలిపారు.

ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను గెలిపించకుంటే..

హర్యానా ప్రచారం

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డబ్‌వాలీ, రానియా, భివాని, మెహమ్, పుండ్రి, రేవారి, దాద్రి, అస్సాంథ్, బల్లడ్‌గఢ్, బద్ర నియోజకవర్గాల్లో కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. కీలక నగరాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రధానంగా స్థానిక అంశాలపై ప్రసంగించనున్నారు. హర్యానాలో కాంగ్రెస్‌తో సీట్ల షేరింగ్ వ్యవహారంలో అవగాహన కుదరకపోవడంతో ఆప్ సొంతంగానే ఎన్నికల బరిలోకి దిగుతోంది.

# లడ్డూ తయారి నెయ్యి కల్తీపై జగన్ రియాక్షన్..

### మొదటి పేజీ తరువాయి



తెరపైకి తీసుకొచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి అమలు చేయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చివరకు భగవంతుడ్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకుంటున్నారని జగన్ ఘాటు కామెంట్స్ చేసారు. ఇక లడ్డూ తయారికి ఉపయోగించే నెయ్యిలో కల్తీ అయిందని ..పశువుల కొవ్వులు కలిశాయని పచ్చి అబద్దాలు చెబుతున్నారని చెప్పారు. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి భగవంతుడి ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేయడం నిజంగా దుర్మార్గమని చెప్పారు. లడ్డూ ప్రసాదం కోసం కొనుగోలు చేసే నెయ్యిని శాంపిల్స్ మూడు టెస్టులకు పంపుతారని..అక్కడ అప్రూవ్ అయితేనే టీటీడీ వాటిని ఉపయోగిస్తుందని ..వైసీపీ ప్రభుత్వంలో ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేశామని చెప్పారు. క్వాలిటీ విషయంలో తమ పాలనలోనే ఎక్కువ సార్లు రిజక్ట్ చేశామని జగన్ జరుగుతున్న ప్రచారంపై పూర్తి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.జులై 23న ఎన్డీడీబీసీ రిపోర్టు ఇస్తే దాన్ని ఇప్పుడు బయటపెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ నెయ్యిలో కల్తీ జరిగితే ..చంద్రబాబు ఇంతకాలం ఎందుకు బయటపెట్టలేదని జగన్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో లడ్డూ ప్రసాదం తయారిలో అనాదిగా వస్తున్న విధానాన్ని తూచా తప్పకుండా పాటించామని ..ఆవిషయాన్ని గర్వంగా చెబుతున్నామన్నారు. కాని చంద్రబాబు మాత్రం కల్తీ జరిగిందని..దాన్ని భక్తులు తిన్నారనే అబద్దానికి రెక్కలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా పవిత్రమైన వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దౌర్భాగ్యమైన పరిసి?తులు రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు జరగలేదన్నారు.

లడ్డూపై కూటమి సర్కారు నీచరాజకీయాలు..

తిరుమల లడ్డూ ప్రసాదంపై ఇప్పటి వరకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పందించారు. సీఎం హెూదాలో ఉన్న చంద్రబాబు లాంటి వ్యక్తి పవిత్రమైన భగవంతుడి ప్రసాదం తయారిపై పచ్చి అబద్దాలు చెప్పి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన వ్యక్తి ఎవరైనా ఉంటే అది చంద్రబాబు మాత్రమే అని విమర్శించారు.లడ్డూ తయారీ చేసే నెయ్యిలో కొవ్వు అనేది ఓ కట్టు కథ. ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా.? ఒక సీఎం ఇలా అబద్దాలు ఆడడం ధర్మమేనా.? భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా.? ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందన్నారు వైఎస్ జగన్.

ప్రాసెస్ ను పక్కాగా అమలు చేశాం..

ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు జగన్. మన రాష్ట్రంలో మాత్రమే ఉన్న తిరుమల శ్రీవారికి అపఖ్యాతిని తెచ్చే విధంగా చంద్రబాబు కామెంట్స్ ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు.ఇక నెయ్యిలో కల్తీ జరగడానికి వీల్లేదనడానికి జగన్ పూర్తి వివరంగా మీడియాకు తెలియజేశారు. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ సర్టిఫికెట్ తీసుకుని రావాలని..వాటిని టీటీడీ పరిశీలించి.. ఆ శాంపిల్స్ ను మూడు టెస్టులకు పంపి అప్రూవల్ అయిన తర్వాతే టీటీడీ ప్రసాదం తయారు చేసే పదార్థాలను స్వీకరిస్తుందని చెప్పారు.ఓ పద్ధతి ప్రకారం.. భగవంతుడి ప్రసాదం తయారికి ఒక విధానాన్ని అనుసరిస్తూ వచ్చిందని వైసీపీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. అలాంటిది చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే..

ఇక నెయ్యి కల్తీపై శాంపిల్స్ రిపోర్ట్ జులై నెలలో వస్తే అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు దాని గురించి అప్పుడు మాట్లాడకుండా ఇప్పుడు బయటకు తీసుకొచ్చి ఇంత రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అయితే చంద్రబాబు ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ..దాన్ని డైవర్ట్ చేయడానికే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల మనసును పక్కదారి పట్టిస్తున్నారని ..పవిత్రమైన తిరుమల శ్రీవారి ఖ్యాతిని తగ్గించే విధంగా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని జగన్ ఘాటు విమర్శలు చేశారు.

# అతిథులకు జ్ఞాపికలుగా హస్త కళాకారుల కళాకృతులు..

### మొదటి పేజీ తరువాయి



దేశ రాజధానికిగానీ వెళ్ళినప్పుడు మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు ప్రదానం చేస్తారు. అలా అతిథులకు రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. తద్వారా రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందనేది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన. ఇందుకు అనుగుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. శ్రీకాళహస్తి పెన్ కలంకారీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసి దశావతారాలు, ధర్మవరం తోలుబొమ్మలు, బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులూ, సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు, అరకు కాఫీ, మంగళగిరి శాలువాలు ఇలా పలు కళాకృతులను పరిశీలించారు. ఎంపిక చేసినవాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని నిర్ణయించారు.

60 శాతం ఖర్చు పవన్ కళ్యాణ్‌దే..

అతిథుల గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. అయితే పవన్ కళ్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధపరచాలని తన పేషీ అధికారులను ఆదేశించారు.

కుమార్తె ముచ్చట తీర్చిన పవన్

లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్యతో కలిసి తిలకించారు. ఆద్య అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. పవన్ కళ్యాణ్ వాటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి బిల్లు చెల్లించి బ్యాగ్, బొమ్మలు కొని కుమార్తెకు అందించారు.

# కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిని చేయకపోతే..

### మొదటి పేజీ తరువాయి



ఢిల్లీ ముఖ్యమంత్రి అతీషి నేతృత్వంలో కొత్త మంత్రివర్గం ఖరారైంది. కేజ్రీవాల్ కేబినెట్‌లోని నలుగురు మంత్రులు – సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గెహ్లాట్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్ మంత్రులుగా కొనసాగుతారు.

ఢిల్లీ ప్రజలు అరవింద్ బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో మాదిరిగానే ఖరీదైన విద్యుత్, సుదీర్ఘ విద్యుత్ కోతలను చూస్తారని ఆప్ నాయకురాలు, కాబోయే ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి శుక్రవారం అన్నారు. అతిషి మాట్లాడుతూ.. 'ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం 5 కిలోవాట్ల విద్యుత్ కనెక్షన్ ధరను 118% పెంచి 1 కిలోవాట్ కనెక్షన్‌కు రూ. 17,365కి పెంచిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం ఈ వేసవి కాలంలో 8 గంటల కరెంటు కోత విధించింది. ఏ మారుమూల గ్రామంలోనూ కాదు.. నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్‌లో ఈ 8 గంటల పవర్ కట్ చేశారని.. కాబట్టి బీజేపీ మోడల్ విద్యుత్తు ఎందుకు.? ఢిల్లీ ప్రజలు అరవింద్ కేజ్రీవాల్‌ను మళ్లీ గెలిపించి ఢిల్లీకి ముఖ్యమంత్రిని చేయడం చాలా ముఖ్యం అన్నారు. లేకపోతే ఉత్తరప్రదేశ్‌లో ఈ రోజు మనం చూస్తున్న ఖరీదైన విద్యుత్, సుదీర్ఘ విద్యుత్ కోతలు, ఢిల్లీలో కూడా చూస్తాము కూడా చూస్తారని పేర్కొన్నారు. కాగా.. గురువారం కాబోయే అయితే వారు మళ్లీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుల్తాన్‌పూర్ మజ్రా ఎమ్మెల్యే ముఖేష్ అహ్లావత్ మంత్రివర్గంలో చేరనున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన అహ్లావత్‌కు మంత్రి పదవి దక్కనుంది. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. సీఎం అతిషితో సహా మొత్తం మంత్రివర్గం సెప్టెంబర్ 21 శనివారం ప్రమాణస్వీకారం చేయనుంది. ఇదిలావుంటే.. అరవింద్ కేజ్రీవాల్ సెప్టెంబర్ 22న జంతర్ మంతర్ వద్ద 'జనతా కీ అదాలత్'లో ప్రసంగించనున్నారు. అయితే, ఆప్ ప్రభుత్వం అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతోందని బిజెపి ఆరోపించింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో దేశ రాజధాని ప్రజలు ప్రభుత్వంపై తమ నిరాకరణను వ్యక్తం చేశారని పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం ఏడు స్థానాలను బీజేపీ గెలుచుకోగా.. ఆప్-కాంగ్రెస్ కూటమి ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.

# రైతులకు వెన్నుపోటు పొడవడంపై కేటీఆర్ ఆగ్రహం?

### మొదటి పేజీ తరువాయి



ఇచ్చిన హామీ వట్టిదేనని తేలిపోయింది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నట్టుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీపై ఎన్నికల వేళ బీరాలు పలికి రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

మంత్రి తుమ్మల వ్యాఖ్యలతో అయోమయం..


తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయని కేటీఆర్ అన్నారు. "కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని తుమ్మల చెప్పారు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా?".. అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ కడిగి పారేశారు.

వారిని అస్సలు వదిలిపెట్టరు..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిందేంటి? చేస్తున్నదేంటి? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు? అధికారంలోకి రాగానే మాట తప్పడమెందుకు? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ.. నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# తెలంగాణలో మరో మూడురోజులు వానలే..

### మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

# ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగితే మీ శరీరంలో కలిగే మార్పులు

ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దానిమ్మ పండులో ఎన్నో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి మన శరీరానికి విశేష ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలను వివరంగా చూద్దాం.

యాంటీఆక్సిడెంట్ల సమృద్ధి

దానిమ్మ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ముఖ్యంగా ప్యూనికాలజిన్స్ అనే రసాయనాలు. ఇవి శరీరంలో ఉండే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేసి, కణజాలాలను రక్షిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో, చర్మం కాంతివంతంగా ఉండడంలో సహాయపడతాయి.

గుండె ఆరోగ్యం

దానిమ్మ జ్యూస్ గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం. ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను శుభ్రం చేయడం ద్వారా రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది అధిక రక్తపోటు (బీపీ) నియంత్రణకు సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడంలో, ముఖ్యంగా అథిరోస్క్లెరోసిస్ (రక్తనాళాలు కట్టిపోవడం) వంటి పరిస్థితులను నివారించడంలో దానిమ్మ జ్యూస్ ఉపయోగపడుతుంది.

రక్తపోటు నియంత్రణ

దానిమ్మ జ్యూస్‌లో ఉండే పొటాషియం, మరియు ఇతర పోషకాలు రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల రక్తనాళాల కట్టిపోవడాన్ని నివారించి, రక్తప్రసరణ సరిగ్గా జరిగేలా చేస్తుంది.

ప్రతిరక్షణ వ్యవస్థ మెరుగుదల

దానిమ్మలో విటమిన్ %జ% అధికంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లు, వ్యాధులను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.

## అక్రమ ఇసుక తరలిస్తున్న మూడు టాక్టర్లు పట్టివేత



నార్పల, సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సింగనమల మండలం పాపనేపల్లి గ్రామం నందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న సింగనమల సిఐ కౌలుట్లయ్య అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణాన్ని అరికట్టే విధంగా చర్యలు చర్యలు తీసుకుంటున్నట్లు సింగనమల సీఐ తెలిపారు

## నియోజకవర్గంలో తాగు సాగునీరు అందించడానికి కృషి చేస్తానన్న



నార్పల, సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శింగనమల : తెలుగుదేశం పార్టీ ఏర్పాటై వందరోజుల పూర్తి చేసుకోవడం అలాగే నిన్నటి రోజున అనంతపురం జిల్లా కలెక్టరేట్లో జరిగిన సదస్సులో శింగనమల నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా శింగనమల నియోజకవర్గం లో రైతులకు ప్రజలకు తాగనీటి ఇబ్బందులు గురికాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అని గత ప్రభుత్వంలో మాదిరిగా నీటి విషయంలో శింగనమల నియోజకవర్గానికి అన్యాయం జరగకూడదని ప్రతి చివరి ఆయకట్టుకు నిరందించే దానికి కృషి చేస్తానని తొలి సమావేశంలోనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మంత్రులకు నియోజకవర్గ సమస్యలు రైతులు పడుతున్నటువంటి బాధలను వివరించినటువంటి ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ ,ని ప్రజలు ప్రజల పక్షాన పోరాడేందుకు అవకాశం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా ఇందిరా మహిళా శక్తి....

-పలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు...

-కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్...





రామగుండంసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : రామగుండం:సెప్టెంబర్ 20. తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా ఇందిరా మహిళా శక్తి కంగన్ హాల్ ని,టైలరింగ్, పిండివంటల తయారీని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్. అనంతరం బొంతల రాజేష్ ని ఆర్ పి సంఘ సభ్యులు అందరూ కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.బొంతల రాజేశ్ మాట్లాడుతూ. ఆదర్శ ఎస్ ఎల్ ఎఫ్ లోని వరలక్ష్మి ఎస్ ఏజీ , హరి ఎస్ ఏజీ ,బబ్లు ఎస్ ఏజీ , ప్రభుత్వం ప్రవేశపెట్టిన వడ్డీ లేని రుణాలను సంఘంలోని సభ్యులు బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని, టైలరింగ్, కంగన్ హాల్ జిరాక్స్ , పిండి వంటలు, ఇలా తయారుచేసి సంఘంలోని సభ్యులు ముందడుగు వేయాలని కార్పోరేటర్ బొంతల రాజేష్ సంఘ సభ్యులను ప్రోత్సహించడం జరిగింది.వడ్డీ లేని రుణాలు అందించిన ప్రభుత్వానికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమైక్య అధ్యక్షురాలు బొంతల సుకన్య, ఆర్పి శారద, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.







## బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్ లోని సమస్యలను పరిష్కరించాలి

### పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్



ఆత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఆత్మకూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వనపర్తి జిల్లా పిడిఎస్ యు అధ్యక్షులువెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. సమస్యలపై వెంకటేష్ మాట్లాడుతూ ఆత్మకూర్ మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ పాఠశాలలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని ఆరోపించారు.విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి క్రింద 5రూమ్స్, ఒక్కటి కిచ్చేన్ షెడ్ పనులకు 95 లక్షలు మంజూరు అయిన ఇప్పటి ఒక్క రూపాయి రాక కాంట్రాక్టర్లు పనిని మధ్యలో వదిలేశారు. కనుక పనులు నత్త నడక కొనసాగుతున్నాయని ఆ పనులను వెంటనే వేగవంతం పెంచాలని విద్యార్థులకు నూతన తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని వంట ఏజెన్సీ తో మాట్లాడటం జరిగింది.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగింది. అలాగే వాటర్ ట్యాంక్ ఉన్న పడిపోయే విధంగా వుంది పందులు స్కూల్ ఆవరణలోకి వచ్చి మంచి నీటి ట్యాంక్ వద్ద సంచరిస్తున్నాయ్ కనుక త్రాగడానికి ఫిల్టర్ వాటర్ మంజూరు చేసి పిల్లలకు అందించాలి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శివ శంకర్, మణికంఠ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యానికి అధిక ప్రాధాన్యత డాక్టర్ ఎం శేషు మాధవ్



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సామాన్యులు ఎక్కడి నుంచి వచ్చిన అతి తక్కువ ఫీజులతో వైద్య చికిత్సలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని (పి ఎ టి ఎస్ -ఐపీ తెలంగాణ, అధ్యక్షులు )డాక్టర్ ఎం శేషు మాధవ్, ఐఏపి వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎం శ్రీరామ్ రెడ్డి. లు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధి ఒకటవ డివిజన్లోని ఎర్రగట్టు గుట్ట క్రాస్ రోడ్ లో జూనియర్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శేషు మాధవ్ డాక్టర్ శ్రీరామ్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిరుపేద ప్రజలకు అతి తక్కువ ధరల్లోని వైద్యం అందించుటకు చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ బి శరత్ చంద్ర ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఇట్టి అవకాశాన్ని హసన్పర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆయా డివిజన్ లలో ఉంటున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏపి వరంగల్ జిల్లా ట్రెజరర్ డాక్టర్ టి నవీన్ కుమార్ సెక్రెటరీ డాక్టర్ పి అనిల్ కుమార్, జూనియర్స్ హాస్పిటల్ నిర్వాహకులు వారి బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి జరుపుకోవడం అనేది స్వాతంత్ర ఉద్యమం నుంచి పుట్టిందని ఇప్పుడు ఉన్న యువతకు తెలుసా..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బాల వినాయక యూత్ వారి వినాయక నవరాత్రులలో భాగంగా చివరి రోజు అయిన నిమజ్జనోత్సవం కనుల పండుగగా జరిగింది ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా జరపడాని ఉద్దేశించి శ్రీకాంత్ రెడ్డి, పాత్రికేయులతో మాట్లాడుతూ, అసలు వినాయక చవితి ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడానికి కారణం ఏమిటో తెలుసా బహుశా ఇప్పుడున్న యువతరానికి చాలా వరకు తెలిసి ఉండకపోవచ్చు వినాయక చవితి పండగ జరుపుకోవడం అనేది స్వాతంత్ర ఉద్యమం నుంచి పుట్టిందని ఇప్పుడు ఉన్న యువతకు తెలుసా తెలుసుకోవాలి అంటే స్వాతంత్ర ఉద్యమకారుడు బాలగంగాధర్ తిలక్ గురించి తెలుసుకోవాలి. బాలగంగాధర్ తిలక్ వినాయక చవితిని బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంగా ఎలా మార్చారు. వినాయక చవితికి బాల గంగాధర్ తిలక్ యొక్క వినూత్న విధానం ప్రైవేట్ మతపరమైన ఆచారం నుండి శక్తివంతమైన పబ్లిక్ పండుగగా దాని పాత్రను పునర్నిర్వచించింది. వేడుకను రాజకీయ మరియు సామాజిక ఐక్యతకు వేదికగా మార్చడం ద్వారా, తిలక్ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ప్రతిఘటనను పెంచడానికి దాని సాంస్కృతిక ప్రాముఖ్యతను ఉపయోగించారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ నాయకుడైన బాల గంగాధర్ తిలక్, వినాయక చవితిని ప్రైవేట్ మతపరమైన ఆచారం నుండి బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా మార్చడంలో కీలక పాత్ర పోషించారు. 19వ శతాబ్దం చివరలో అతని వినూత్న విధానం పండుగ ప్రాముఖ్యతను పెంచడమే కాకుండా జాతీయవాద భావాలను పెంపొందించడానికి మరియు భారతీయులను ఏకం చేయడానికి ఒక వేదికగా కూడా ఉపయోగించింది.

వినాయచతుర్థికిక్క రూపాంతరం

1893,కి ముందు, వినాయక చవితిని ప్రధానంగా ఎవరి ఇంట్లో వాళ్లు, ఒకరోజు కార్యక్రమంగా జరుపుకునేవారు, ప్రధానంగా బ్రాహ్మణులు మరియు అగ్రవర్ణాల వారు తమ ఇళ్లలోనే జరుపుకుంటారు. దాని మతపరమైన మూలాలకు మించి సాంస్కృతిక లేదా రాజకీయ ప్రాముఖ్యత తక్కువగా ఉంది. విస్తృత ప్రభావానికి దాని సామర్థ్యాన్ని గుర్తించి, తిలక్ పండుగను సమాజంలోని విభిన్న విభాగాలను ఏకం చేయగల మరియు వలస పాలనకు వ్యతిరేకంగా వారిని సమీకరించే ఒక బహిరంగ దృశ్యంగా మార్చడానికి ప్రయత్నించారు. బాల గంగాధర్ తిలక్ దృష్టిలో వినాయక చవితిని గొప్ప సమాజ పండుగగా మార్చారు. అతను బహిరంగ ప్రదేశాలలో నిర్వహించబడే పెద్ద, వ్యవస్థీకృత వేడుకల ఆలోచనను ప్రోత్సహించాడు, అన్ని సామాజిక వర్గాల ప్రజలకు పండుగను అందుబాటులోకి తెచ్చాడు. ఇది ప్రైవేట్ వేడుకల యొక్క మునుపటి పద్ధతి నుండి నిష్క్రమణను గుర్తించింది. తిలక్ పెద్ద వినాయక విగ్రహాలను ఉంచే 'మండపాలు విశాలమైన స్థలాలలో ఏర్పాటు అయ్యేలా ప్రాచుర్యంలోకి తెచ్చారు మరియు 10వ రోజున వినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసే సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు, ఇది పండుగ యొక్క ముఖ్య లక్షణంగా మారింది.మాస్‌ను సమీకరించడం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపరిచేందుకు, తిలక్ ఈ పండుగను జాతీయవాద ఉత్సాహంతో నింపారు. అడ్డంకులను తొలగించే గణేశుడిని ఐక్యతకు, ప్రతిఘటనకు ప్రతీకగా ఆయన ఉద్ఘాటించారు. వేడుకల్లో దేశభక్తి గీతాలు మరియు జాతీయవాద ఇతివృత్తాలను చేర్చడం ద్వారా, తిలక్ రాజకీయ ఆలోచనలను ప్రోత్సహించడానికి మరియు స్వాతంత్ర్యం కోసం ప్రజల మద్దతును కూడబెట్టుకోవడానికి పండుగను ఒక వేదికగా ఉపయోగించుకున్నారు.తిలక్ యొక్క విస్తృత లక్ష్యం స్వరాజ్యం లేదా స్వయం పాలన. జాతీయవాద ఉద్యమంలో అతని ప్రమేయం 1881లో జి జి అగార్కర్‌తో కలిసి 'కేసరి' మరాఠీలో, మరియు 'మహరత్తా' ఇంగ్లీష్‌లో వార్తాపత్రికలను స్థాపించింది. ఈ ప్రచురణల ద్వారా, అతను రాజకీయ హక్కులు మరియు బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా ప్రతిఘటన కోసం వాదించాడు.పండుగ వెనుక ఉన్న దార్శనికత వినాయక చవితిని తిలక్ మార్చడం ఒక వ్యూహాత్మకం మరియు ప్రతీకాత్మక చర్య. బ్రిటీష్ అధికారులు బహిరంగ సభలను పరిమితం చేసిన సమయంలో, తిలక్ పండుగను సామూహిక సమీకరణకు అవకాశంగా భావించారు. అతని ప్రయత్నాలు బ్రాహ్మణులు మరియు బ్రాహ్మణేతరుల మధ్య విభజనలను తగ్గించడం మరియు ఏకీకృత హిందూ గుర్తింపును పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. హిందూ దేవతలను మరియు సాంస్కృతిక చిహ్నాలను ఉపయోగించుకోవడం ద్వారా, తిలక్ బ్రిటీష్ అణచివేతకు వ్యతిరేకంగా ప్రతిఘటనను బలోపేతం చేయడానికి మరియు జాతీయ అహంకారం మరియు ఐక్యతను ప్రేరేపించడానికి ప్రయత్నించారు. అతను సాధించిన విజయాలు ఎన్నో ఉన్నప్పటికీ, బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య పోరాటానికి. అతని కథలో ఒక ప్రత్యేక అధ్యాయం. వినాయక చవితి మరియు భారత స్వాతంత్ర్య ఉద్యమంపై తిలక్ ప్రభావం తీవ్రంగా ఉంది. పండుగ, ఒకప్పుడు ప్రైవేట్ వ్యవహారం, ఇప్పుడు గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు మరియు వలస పాలనకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు చిహ్నంగా మారింది.రాజకీయ మార్పును ప్రోత్సహించడానికి సాంస్కృతిక కార్యక్రమాలను ఉపయోగించాలనే తిలక్ దృష్టి శాశ్వత వారసత్వాన్ని మిగిల్చింది మరియు వినాయక చవితిని ఐక్యత మరియు జాతీయ అహంకార సమయంగా జరుపుకోవడానికి అతని ప్రయత్నాలు కొనసాగుతాయి.ఈ రోజు మనం పండుగను జరుపుకుంటున్నప్పుడు, వినాయక చవితిని సామాజిక మరియు రాజకీయ సమీకరణకు శక్తివంతమైన సాధనంగా మార్చడంలో తిలక్ పాత్రను మరియు భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి ఆయన చేసిన గణనీయమైన కృషిని మనం గుర్తుంచుకోవాలి. వినాయక నవరాత్రులలో వినాయకుడి కథ చెప్పినట్టుగా బాలగంగాధర్ తిలక్ గారి గురించి ప్రతి యువతకు అర్థమయ్యేలా చెప్పబడాలి అన్నారు. అలాగే బాల వినాయక యూత్ అనేది 13, సంవత్సరాల ముందు ఇద్దరు స్కూల్ పిల్లలు వాళ్ల దగ్గర ఉన్న పాకెట్ మనీతో ఏమీ తెలియని వయసులో మొదటిసారిగా వినాయక నవరాత్రులు జరపాలని అని నిర్ణయించుకున్నారు అప్పుడు ప్రారంభమై చిన్న చిన్న విగ్రహాల ద్వారా పూజలు అందుకున్న ఏకదంతుడు బాల వినాయకుడై గణపతి బప్పా మోరియా అంటున్న ఆ ధ్వనికి చెవులు గిల్లు మంటుంటే ఆ ఇద్దరి స్కూల్ పిల్లల గొంతుకతో ఎన్ని గొంతుకలు కలిసాయో ఇప్పుడు, అలా ఇద్దరి బాలులతో పూజలందుకున్న బాల వినాయకుడు ఇప్పుడు బాల వినాయక యూత్ గా ఎదిగి యువకులందరితోనూ పూజలు అందుకుంటున్నడు, ఈ బాల వినాయకుడి లడ్డు ప్రసాదం కోసం వేలం ద్వారా చేజిక్కించుకునేందుకు అనేకమంది భక్తులు వేలంలో పోటీ పడుతుంటారు వారిలో ముందంజలో ఉండేవాలు జయమ్మ , ఆర్యన్ బ్రదర్స్ , వాళ్లకి ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం దక్కలేదు ఎందుకంటే ప్రతిసారి మిగతా భక్తులందరు నిరాశ పడుతున్నారని భావించి ఈసారి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని బాల వినాయక యూత్ ఇంద్రానగర్ వారు, నిర్ణయించారు ఈనిర్ణయాన్ని గౌరవిస్తూ జయమ్మ , ఆర్యన్ బ్రదర్స్ , తప్పకుండా కొత్త వారికి అవకాశం ఇవ్వాల్సిందే లడ్డు ప్రసాదం ప్రతి ఒక్కరి చేతి నుంచి పంచబడాలి మీ నిర్ణయాన్ని హర్షిస్తున్నాము అన్నారు అంటూ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మరియు బాల వినాయక యూత్ సభ్యులైన. సిద్ధార్థ, శివప్రసాద్, సాయికుమార్, సూర్య, నవీన్, రాము, లోకేష్, సురేందర్, విష్ణు, జయరాజ్, వెంకటేష్, ప్రణయ్, మురుగానంద్, రాజ్ కుమార్, ృష్ణమూర్తి, గోపి, భరత్, చిన్న , కృష్ణ , యాదగిరి, వారిని అభినందిస్తూ దేశభక్తితో పాటు భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను అందించాలని కోరారు..

## కౌశిక్.. సీఎంను విమర్శించే స్థాయినా నీది

### హుజూరాబాద్ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ ఫైర్



హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంటసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ యువనేత మద్దుల ప్రశాంత్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన వీణవంక మండలకేంద్రంలో మీడియాతో మాట్లాడారు. తన శక్తితో నేతలందరినీ సమన్వయం చేసుకుని, జాతీయ స్థాయి లీడర్ల అండతో కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పవర్‌లోకి తీసుకొచ్చారని వెల్లడించారు. టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో బీఆర్‌ఎస్‌పై పోరాటం చేసి, కేసులకు భయపడకుండా, వెనక్కుతగ్గకుండా రేవంత్ కష్టపడి పనిచేశారని స్పష్టం చేశారు. కౌశిక్‌రెడ్డి తన భార్య, కూతురు కుటుంబ సభ్యులను ముందరపెట్టి.. గెలిస్తే జయయాత్ర లేదంటే శవయాత్రకు రండి అంటూ జనాన్ని భయపెట్టి హుజూరాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారని విమర్శించారు. కౌశిక్‌రెడ్డివి బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ అని ఆరోపించారు. ఎమ్మెల్యే పాడికి మతి భ్రమించిందని, అందుకే టీపీసీసీ చీఫ్ పదవి కోసం సీఎం రేవంత్ తన కాళ్లు మొక్కారని ఇటీవల మాట్లాడారని వెల్లడించారు. రేవంత్ తన స్వశక్తితో రాజకీయాల్లో ఎదిగారని, విలక్షణమైన నాయకత్వ లక్షణాలతో రాష్ట్రాన్ని దేశంలోనే కాదు ప్రపంచంలో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సీఎంపైన తప్పుడు ప్రచారం బంద్ చేయాలని సూచించారు.

## వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల ఎంపీడీఓ కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకే గ్యాస్ బండ లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్..!!.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఆరు గ్యారంటీ లను మీ గడప దాకా తెచ్చిస్తామని హామీ ఇచ్చాను, ఈరోజు వాటిని అందిస్తున్నాను. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నలభై ఎనిమిది గంటల్లోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది ప్రజా ప్రభుత్వం. ఈ పథకం వచ్చినప్పటి నుండి వికారాబాద్ జిల్లాలో 1.70 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ ఖర్చుల కింద ఆర్టీసీ కి రూ.908 కోట్లు ఇచ్చింది. ప్రజలకు మేలు చేయాలని అన్ని పథకాలను అమలు చేయాలని ఉన్నది. కాని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించింది. అప్పుల కుప్ప చేసింది. పెద్ద కొడుకు అని చెప్పుకున్న ఆయన అందరిని నట్టేట ముంచిపోయిండు. రాష్ట్రాన్ని చిల్లంకొల్లం చేశాడు. భూములు, ఇసుక, కరంటు, నీళ్ళు అన్ని అమ్ముకున్నడు, దోచుకున్నాడు, గత ప్రభుత్వంలో ఒక్కటే కుటుంబం బాగుపడింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏ పథకం మొదలు పెడదామన్నా గత ప్రభుత్వం చేసిన అప్పులే అడ్డంపడ్తున్నాయి. పైగా ప్రభుత్వం హామీలను అమలు చేయడం లేదని విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దడానికి రేవంత్ రెడ్డి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొత్తం జీతాలు ఇచ్చే పరిస్థితి, ఇప్పుడు ఒకటో తేదీన జీతాలు అందుతున్నాయి. చరిత్రలో ఎక్కడా లేని విదంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫిని అందించారు. హామీ ఇచ్చినట్లుగా త్వరలోనే మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది.





## రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు....



రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : స్వచ్చతా హీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో... శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కూరగాయల మార్కెట్లో వర్తకులతో కలసి చీపురు పట్టి నగర పాలక సంస్థ పర్యవేక్షక సిబ్బంది కూడా శుభ్రం చేశారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లతో కలిసి ఆవరణ పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , కళాశాల ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకులు , విద్యార్థినీ విధ్యార్థులు పాల్గొన్నారు.



## వరల్డ్ టాప్ 2% సైంటిస్టలలో విజ్ఞాన్స్ కు చోటు.





పొన్నూరు సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన 6 అధ్యాపకులు వరల్డ్ టాప్ 2% సైంటిస్టలలో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కే.వెంకట రావ్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్నాదేవి బోడపాటి, కెమికల్ విభానికి చెందిన ప్రొఫెసర్ టీ.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2% సైంటిస్టలలో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు 2023 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్టల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసింది. అందులో భాగంగా రీసెర్చ్ వర్క్, రీసెర్చ్ పబ్లికేషన్స్, హెచ్ ఇండెక్స్, సైటేషన్స్, రీసెంట్ పబ్లికేషన్స్, ఇతరత్రా పబ్లికేషన్స్‌లలో ఈ 6 అధ్యాపకులు ప్రచురించిన పేపర్లన్నింటిని కూడా పరిగణలోనికి తీసుకుని వరల్డ్ టాప్ 2% సైంటిస్టలలో గుర్తించారని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 6గురు ప్రొఫెసర్‌లకు నగదు బహుమతులు అందించి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## కార్మిక ప్రజల ఆశాజ్యోతి సీతారాం ఏచూరి..



పొన్నూరు సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పెదకాకాని మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం కార్యాలయంలో పెదకాకాని సిపిఎం శాఖ మహాసభ జి .రాజా రమేష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. నేతాజీ మాట్లాడుతూ సీతారాం ఏచూరి తను నమ్మిన సిద్ధాంతం కొరకు చివర వరకు పార్టీలో పని చేశారని అనేక దేశాల లో పర్యటించి విప్లవ అధ్యాయనం చేశారని పేర్కొన్నారు. ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి సీతారాం ఏచూరి అని అన్నాడు. మహాసభ అనంతరం శాఖ కార్యదర్శిగా బేతపూడి బాబురావు, సహాయ కార్యదర్శిగా జి. రాజా రమేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, కే. సత్యనారాయణ, వి. శివయ్య, బి బాబురావు, బి .సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ ను సన్మానించిన సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి....



రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన బత్తుల శంకర్ ని, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి శుక్రవారం తన స్వగృహమైన బసంత్ నగర్ లోపూల బొకే అందించి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను, సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ పరికిపండ్ల.నరహరి, సోదరులు పరికిపండ్ల. రాము ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కురుమ పల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి. బాపయ్య ,జాతీయ కార్యదర్శి కొంకటి. లక్ష్మణ్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి. మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల. రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి. రాజేందర్ , సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి. దినేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు కోరే.శంకర్ ,ఈర్ల. శ్రీనివాస్, గాంధీ డిగ్రీ కాలేజీ లెక్చరర్, ఇంగ్లీష్ వెంకట్, కన్నం. తిరుపతి, గణేష్ ,నేరువట్ల. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.అనంతరం

### సనియర్, ఐఏఎస్, అధికారి,పరికిపండ్ల నరహరి కి సన్మానం.....



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కార్యక్రమాలకు పూర్తి సహకారాన్ని అందిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పూల బోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర, జిల్లా నాయకులు , ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభించిన కూన రవికుమార్



ఆమదాలవలస సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ను శుక్రవారం శాసనసభ్యులు కూన రవికుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి ఐదు రూపాయలకే కడుపు నిండా భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో గతంలో టీడీపీ హయాంలో అన్నా క్యాంటీన్ లను ప్రారంభిస్తే ఆ తరువాత కాలంలో వైసిపి అధికారం లోకి వచ్చిన అన్నా క్యాంటీన్ లను మూసి వేసి పేదవాడి కడుపు కొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను పునః ప్రారం భించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా బావించి పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. అన్నా క్యాంటీన్ లో ఇడ్లీలను తిని రుచి చూసారు. ఈ కార్యక్రమంలోపలు సంబంధిత శాఖ అధికారులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ తమ్మినేని గీతాసాగర్ మండల టీడీపీ అధ్యక్షులు నూక రాజు సనపల ఢిల్లేశ్వరరావు జన సేన ఇంచార్జ్ పేడాడరామ్మోహన్ రావు కూటమి నాయకులు పార్టీ అభిమానులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం




ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఆత్మకూర్ పట్టణంలోని నూర్ మజీద్ ప్రాంగణంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం లో పట్టణ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆత్మకూరు పట్టణ యువకులు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు మహమ్మద్ ప్రవక్త చూపించిన సన్మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు పలు సందర్భాలలో రక్తదానం చేయుటకు ముందుండాలని రక్తహీనతతో బాధపడుతున్న రక్తదాతలకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వారికి భరోసా కల్పించాలని అనారోగ్యానికి బారిన పడిన రోగులకు సహాయ సహకారాలు అందించాలని ఈ శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించారు . తదనంతరం మైనార్టీ నాయకులు అబ్దుల్ వహీద్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పట్టణ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త చూపించిన శాంతి మార్గంలో నడవాలని పేదలకు సహాయ సహకారాలు అందించాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు హైమద్ బిన్ అమీర్ మత పెద్దలు అమీర్ మోషన్ షబ్బీర్ అబ్దుల్ కలీం మౌలానా అబ్దుల్ అలీమ్ నావీద్ మహమూద్ జావిద్ ఇమ్రాన్ రియాజ్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సుఖవాసి శేఖర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ 47,324 రూపాయలు అందజేత

రేపల్లె సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :కుటుంబంలో ఎవరికి అనారోగ్యంగా ఉన్న ఆ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటుందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం అనగాని ఫోన్ ద్వారా మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు, ఎవ్వరు అనారోగ్యం పాలు కాకూడదని కోరుకుంటున్నాను అన్నారు ఎవరైనా అనారోగ్యం పాలైతే ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా మండలంలోని ఉప్పూడి గ్రామానికి చెందిన సుపవాసి శేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 47 వేల 324 రూపాయల చెక్కును మంత్రి అనగాని సోదరుడు అనగానని శివప్రసాద్ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు

## ఎట్టకేలకు కోమలి చెరువు కి మోక్షం

-దాదాపు5 సంవత్సరాలు పాటు కనీస మరమ్మతులు లేకుండా ఉన్న దుస్థితి

-గ్రామ ప్రజల అవసరాలను గుర్తించిన బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ

-వర్మ ఆదేశించారు... కిషోర్ ఆచరిస్తున్నారు

-గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ నాయకులు కలకోట కిషోర్ రెడ్డి



కోమలి గ్రామంలో సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : గత ప్రభుత్వం చూసిన చిన్న చూపుకి మంచి నీటి చెరువు తూటి కడ తో పూర్తిగా నిండిపోయి కనీస నీరు నిల్వ ఉండటానికి కరువైంది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ గ్రామ నాయకులు కిషోర్ రెడ్డి శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర దృష్టికి తీసుకువెళ్లటం తో ఈ రోజు ఆ చెరువుకు మోక్షం లభించింది. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో నేను చేసి చూపుతా అని మాట ఇచ్చిన వర్మ ప్రధామంలో కోమలి గ్రామ చెరువు శుభ్రం చేసి ప్రజలకు త్రాగునీరు అందించే ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. అనుకున్నది తడవుగా వర్మ ఆ గ్రామ నాయకుడు కిషోర్ రెడ్డి ని చెరువు శుభ్రం చేయమనటం తో వెంటనే ఆ పనులు ప్రారంభించి గ్రామస్తుల మన్ననలు పొందితున్నారు. ఇంత కాలం మరుగున పడిన చెరువును మరల నూతనంగా తయారు చేస్తుండటం ఇక కల అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువు మరమ్మత్తులు కోసం ఎంత వెచ

## వరిలో బ్యాక్టీరియా ఎండు తెగలు నివారణకు రైతులకు అవగాహన....

### మండల వ్యవసాయ అధికారి కే. సతీష్....





రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కే సతీష్ వరి పంటలను పరిశీలించి, ప్రస్తుతం అంతర్గాం మండలంలోని వరికి సోకుతున్నటువంటి బ్యాక్టీరియా, ఎండు తెగలు లక్షణాలను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే సతీష్ మాట్లాడుతూ, రైతులు వరి పంటకు బ్యాక్టీరియా, ఎండు తెగలు రాకుండా నివారణ చర్యలు చేపట్టుకోవాలని, నివారించడానికి గల కారణాలను తెలుపుతూ ఎండు తెగలు బ్యాక్టీరియా వచ్చే లక్షణాలను తెలుపుతూ, అవి వరి పంటకు రాకుండా వరి పంటకు ఏ విధమైన మందులు వాడాలో, ఎలా వాడాలో తెలిపారు. అలాగే వీటి లక్షణాలు ను రైతులకు వివరించడం జరిగింది. పిలకలు తొడిగే దశలో వారి ఆకుల అంచుల నుండి పసుపు రంగు మచ్చల అలలు మాదిరిగా వ్యాపించి ఉంటాయని ,తర్వాత ఆకుల అంచులు పూర్తిగా ఎండిపోయి మధ్య భాగం మాత్రం ఆకుపచ్చగా ఉంటుందని, దానిని నివారించడానికి నివారణ చర్యలు తెగులు లక్షణాలను తొలి దశలో గుర్తిస్తే నత్రజని ఎరువులు అయినా యూరియా, అమోనియా తాత్కాలికంగా ఆపాలని తెగులు నివారించడానికి కాపర్ హైడ్రాక్సైడ్400 గ్రాములు, శ్రేష్ట మైసిన్ సల్ఫేడ్ 60 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని, ఆఖరి దాఫగా పోటాస్ ఎరువును వేయాలని కాపర్ సిలింద్ర నాశనీలు అయినటువంటి కాపర్ హైడ్రాక్సైడ్, కాపర్ ఆర్సి క్లోరైడ్ వంటివి పోతదశలో ఉన్న వరి పంటపై పిచికారి చేయాలని, రైతులకు అవగాహన చేస్తూ సలహాలను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. సతీష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతులకు రూ,4800 గిట్టుబాటు ధర కల్పించాలి



నర్వసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :చెరుకు రైతులకు గిట్టుబాటు ధర 4800 కల్పించాలని కృష్ణవేణి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న యాజమాన్యాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్వ మండలంలోని పెద్ద కడుమూర్ రైతు వేదిక లో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం నర్వ డివిజన్ డివిజన్ లోని చెరుకు రైతుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాసారెడ్డి ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చెరుకు రైతులు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించడంలో ఫ్యాక్టరీ యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. అనంతరం కృష్ణవేణి చెరుకు రైతు సంఘం నర్వ డివిజన్ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది , అధ్యక్షులుగా వెంకటేష్ చారి ఉపాధ్యక్షులుగా గోవిందు ఆనంద్ రెడ్డి, కోశాధికారిగా మరియం శ్రీను, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, సహాయ కార్యదర్శిగా రంగన్న రాజేందర్ రెడ్డి, సలహాదారులుగా నరసింహయ్య శ్రీనివాస్ ఆచారి, కమిటీ సభ్యులుగా చెన్నారెడ్డి ,సత్య రెడ్డి, కాజా ,శేఖర్ రెడ్డి, అనంతరెడ్డి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ఈ క్రింది తీర్మానాలు ప్రవేశపెట్టారు. కటింగ్ ట్రాన్స్పోర్ట్ అన్ని ఫోను టన్ను చెరుకు 3500 ఇవ్వాలి లేదా గిట్టుబాటు ధర 4800 ఇవ్వాలి. రైతుల్ని గ్రూప్లుగా ఏర్పాటు చేసి యాజమాన్యం రైతు సంఘం చర్చల్లో నిర్ణయించిన ధరకే కోతలు సీరియల్ గా కోయించాలి. వేరు పురుగును పూర్తిగా నివారించి పంట నష్టం కాకుండా చూడాలి.అధిక టెన్నేజీ వచ్చే విత్తనాన్ని రైతులకి ఇచ్చి 50,60 టన్నులు వచ్చే విధంగా దిగుబడి పెంచాలి. గ్రామాల్లో సిడిసి నిధుల నుంచి రోడ్లు వేయించాలి, చెరుకు రైతుల పైసమస్యలను పరిష్కరించి యాజమాన్యం పరిశ్రమకు తగినంత చెరుకు అభివృద్ధికి కృషి చేయాలని నర్వ డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది.

## సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన టిడిపి ప్రభుత్వం



రేపల్లెసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సంక్షోభంలోనూ సంక్షేమ అందించిన కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు జేజేలు పలుకుతున్నారని మండల స్పెషల్ ఆఫీసర్ ఈ ఓ పి ఆర్ డి మల్లికార్జునరావు ఎంపీడీవో శివ పార్వతి అన్నారు శుక్రవారం మండలంలోని బేతపూడి ఒకటి రెండు సచివాలయాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు గ్రామసభల్లో ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారుమూరు జ్యోతి, మాజీ ఎంపీటీసీ కుర్తిపూడి నరసింహారావు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాబ్ మేళాకు 25 మంది విద్యార్థులు ఎంపిక



రేపల్లెసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో రేపల్లె లో శ్రీ. ఎ బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన అపెక్స్ సొల్యూషన్స్, రిలయన్స్ ట్రెండ్స్, డిక్సన్ కంపెనీ ప్రతినిధులు హాజరవడం జరిగింది ఈ కంపెనీలకు 25 మంది సెలెక్ట్ మరియు 62 మంది షార్ట్ లిస్ట్ అవ్వడం జరిగినది . ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ . కోటేశ్వర రావు నిరుద్యోగ యువత యువకులను ఉద్దేశించి పెద్ద ఉద్యోగమైన చిన్న ఉద్యోగంతోనే ప్రారంభమవుతుందని అలాగేఉద్యోగ అవకాశము దూర ప్రాంతంలో వచ్చిన గాని సద్వినియోగం చేసుకోవాలని మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు రేపల్లె లో ఈ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం సంతోషంచ దగ్గ విషయమని తెలియచేశారు.కంపెనీ ప్రతినిధులు దూర ప్రాంతం నుండి కళాశాలకు వచ్చి అభ్యర్థులను సెలెక్ట్ చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కళాశాల స్పాక్ పర్సన్ డి.సంపూర్ణ రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ యొక్క నైపుణ్యాలనుమెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. అలాగే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ యంగ్ ప్రొఫేషనల్ మాట్లాడుతూ యువత ఎన్ సి ఎస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలని అమ్రియు ఎంప్లాయిమెంట్ వెబ్సైట్ ఆన్లైన్ అవ్వడం వలన అభ్యర్థులు జాబ్స్ కోసం రిజిస్టర్ చేసుకోవచ్చని తెలియచేసారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ. కోటేశ్వర రావు , కళాశాల స్పోక్ డి. సంపూర్ణ రావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది సీ.హెచ్. రవి కుమార్ , ఎం . బుల్లియ్య, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ జిల్లా ఎట్కు.పి. హారిక మరియు సీడాప్ సిబ్బంది రాంబాబు, అరుణ్ బాబు కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది

## 2008. డీఎస్సీలో బీఈడిలతో పాటు డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో ఉద్యోగులు ఇవ్వాలని ఆరోగ్య శాఖ కేబినెట్ మంత్రి దామోదర్ రాజా నర్సింహ శుక్రవారం నాడు కలిసి మెమోరండం అంద జేశారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : డిఎడ్.2007.2009.ప్రవేట్ అయిన డిఎడ్ అభ్యర్థులు 2008 డీఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్ లో ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నీ కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ అభ్యర్థులకు 2008 డిఎస్సి లో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంతా కోర్టును ఆశ్రయించడం జరిగిందని దీంతో అభ్యర్థులమంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008. డీఎస్సీ లో అభ్యర్థులందరూ పరీక్ష రాయడం జరిగిందని సెలక్షన్ లిస్ట్ మెరిట్ లిస్ట్ లో పేర్లు నమోదు అయ్యాయని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా వెరిఫికేషన్ చేయడం జరిగిందని అన్నారు..కానీ ఉద్యోగులు ఇవ్వకుండా విత్ ఓల్డ్ లో పెట్టడం జరిగిందని మంత్రికి వివరించారు ఆంధ్రప్రదేశ్ లో బీఎడ్ తో పాటు డి.ఎడ్ అభ్యర్థులకు ఉద్యోగులు ఇవ్వడం జరిగిందని తెలంగాణ లో కూడా ఆంధ్రప్రదేశ్ తరహా లో డిఎడ్ వారికి కూడా ఉద్యోగులు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు మంత్రి ఆంధ్రప్రదేశ్ నుంచి ఫైల్ తెప్పియడం జరిగిందని ఇక్కడ కూడా అదే తరహాలోనే 2008.వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అభ్యర్థులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కిషోర్.వెంకటేష్.సంధ్య.అనూష.మంజుల.ఆనంతలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు అవరోధం గోవులు

### ఆవులను గోశాలకు తరలించే చర్యలు - మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు



రేపల్లె సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : పట్టణంలో వాహనదారులకు, చిరు వ్యాపారులకు, స్కూల్స్ కాలేజీ బస్సులకు ప్రధాన వీధులలో వాహన రాకపోకలు వెళ్లే సమయంలో ప్రతిరోజూ ఈ ఆవుల సమస్య వేదిస్తోందని సరిగ్గా రోడ్డు మధ్యలో తిష్టవేసి వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారాయి అని మున్సిపల్ కమిషనర్ సాంబ శివరావు తెలియజేశారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆవులుగంటల తరబడి రోడ్లపై ఇవి నిలబడడం, పడుకోవడం వలన వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కావున ఆవులను ఆవుల యజమానులు తక్షణమే స్పందించి ఆవులను తీసుకువెళ్లాలి లేదంటే 5 రోజుల తరువాత రోడ్ల మీద ఉన్న ఆవులను పోలీసుల సమక్షంలో గోశాలలకు వాటిని తరలింపు చేసే కార్యక్రమం చేపడతామని కమిషనర్ సాంబశివరావు తెలిపారు.అదే విధంగా పందుల యజమానులకు, మీ పందులను పట్టణంలో వదల కుండా ఊరికి బయట కానీ,మీ ఇంటి వద్దే ఉంచుకోవాలి అదే విధంగా పందులు యజమానులకు తెలియజేయునది ఏమనగా పట్టణంలో పందులు వదలకుండా మీ ఇంటి దగ్గర గాని పట్టణానికి దూరముగా గాని వాటిని ఉంచాలి. ప్రజలకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి లేనియెడల 5 రోజులు తర్వాత కఠినమైన చర్యలు తీసుకొనబడును ...

## సమర్ధవంతంగా సభ్యత్వం చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటండి..!!

-కరోనా లాంటి కష్ట సమయంలో ప్రతి పౌరునికి వ్యాక్సిన్ అందించి, ప్రపంచ దేశాల చూపు భారత్ పైపు చూసేలా చేసిన ఘనత ప్రధాని మోడీది..!!

-విచ్ఛిన్నకర విద్రోహ పార్టీలను వీడి, దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చే భారతీయ జనతా పార్టీలో చేరండి..!!

-చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల పార్లమెంట్ సభ్య కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్.జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు మాధవరెడ్డిరాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్న, వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్వద్ద నందు. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదును ఈనెల 23 లోగా

### రైతు సేవకేద్రం లో నమోదు చేయండి



రేపల్లె సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : రైతులు తమ పంటల వివరాలను రైతు సేవా కేంద్రంలో ఈ నెల 23 తేదీలోగానమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలను నమోదు చేయించుకోకపోతే ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రభుత్వం అందించే ఎటువంటి సహాయం అందదని తెలియజేశారు రైతులు తప్పనిసరిగా తమ పంటలను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి పంటను ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు

# సింగరేణి లాభాల్లో వాటా 33 శాతం చెల్లించేందుకు నిర్ణయం...



రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి ఆర్జించిన 2388.5 కోట్ల రూపాయల లాభాల్లో కార్మికులకు వాటాగా 33 శాతం అనగా 788.20 కోట్లు చెల్లించడానికి నిర్ణయం జరిగింది. మిగిలిన 67% యాజమాన్య వాటా నుండి కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చెల్లించేటట్లుగా, వరద బాధితుల సహాయార్థం 10.25 కోట్ల రూపాయలను కూడా యాజమాన్యం వాటా నుండి చెల్లించేటట్లుగా, (కార్మికుల జీతాల నుండి కోత లేకుండా) యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగినది. 10 శాతం సాధించింది మొదలు ఇప్పుడు 33 శాతం వరకు కూడా కార్మికుల పక్షాన పోరాడింది ఎఐటియుసి అని తెలియపరుస్తూ, గుర్తింపుసంఘం గా ఏఐటియుసి యూనియన్ కృషిని కార్మిక సోదరులు గమనించాలని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి.....

## మరుపాక అనిల్ కుమార్ డిఎచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి....



రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :. దళిత హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా సమితి సమావేశం బొద్దుల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి, ముఖ్య అతిథులుగా దళిత కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా ఎస్ సి సబ్ ప్లాన్ చట్టం అమలతో పాటు, రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ ను కేటాయింపు చేయాలని, ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళితులపై దౌర్జన్యాలు, అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలని, భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని,దళితులకు విద్యా హక్కు, భూమి హక్కు ,ఉపాధి అవకాశాలు కల్పించాలి. సాధారణ జనాభాగణతో పాట సామాజిక,ఆర్థిక కులగణన నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అభయ హస్తం ప్రారంభించి దళితుల అభ్యున్నతి కోసం పాటు పడాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ, రాష్ట్రంలో అనేకమంది దళితుల పైన దాడులు జరుగుతున్నాయని, మతోన్మాద శక్తులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి డీహెచ్పీఎస్ కార్యకర్తపై ఉందని, రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో దళిత హక్కుల పోరాట సమితి ని బలోపేతం చేయాలని సమావేశంలోని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, రాష్ట్ర సమితి సభ్యులు అసాల రమ,జిల్లా నగర నాయకులు ఏర్రల రాజయ్య, శనిగరపు తిరుమల, ఆరెపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, రమేష్, బండారి సదానందం, గంగారపు ప్రసాద్ మరియు శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. నంతరం డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా మద్దెల దినేష్ గోదావరిఖని, కో - కన్వీనర్ గా బండారి సదానందం పెద్దపల్లి, సభ్యులు గా ఎర్రాల రాజయ్య, ఆరెపల్లి మానస్ కుమార్,చంద్రగిరి ఉదయ్, రమేష్, తడికారులును ఎన్నుకున్నారు.

# నవాబు పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ ...శంకర్ నాయక్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి.. సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను డి ఐ ఈ ఓ , ఎన్. శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు.కళాశాలలోగల అపార బోధనానుభవం గల బోధనా సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించు కోవాలని అన్నారు. అనంతరం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. కళాశాల నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కళాశాలప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి మరియు సిబ్బంది డి ఐ ఈ ఓ ను శాలువా తో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు మంజుల, నరేష్, రమేష్, శ్రీనాథ్, వెంకటయ్య, ఉషా రాణి, రవీంద్ర నాయక్,కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, రికార్డ్ అసిస్టెంట్ కీర్తి శామ్యూల్ పాల్గొన్నారు.



# రంగ రంగ వైభముగా ఆ గణనాథుని నిమజ్జనం,



పటాన్చెరు నియోజకవర్గం ,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : రామ చంద్రాపురం బీహెచ్ఈఎల్ పరిధిలోని ఎం ఐ జి కాలనీలో నిన్న బజరంగ్ సేన వారు, వినాయక నవరాత్రుల ముగిసిన సందర్భంగా, స్వామి వారి యొక్క ఊరేగింపు కార్యక్రమం, కనుల పండుగ రంగ రంగ వైభవంగా, కాలనీవాసులందరూ కలిసికట్టుగా ఆ గణనాథుని నిమజ్జ కార్యక్రమంలో పాల్గొని , వాయిద్యాల మధ్యన స్వామివారిని ఊరేగించినారు, ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పుష్ప





నగేష్ యాదవ్, ఎక్స్ కార్పొరేటర్ తుంట అంజన్న, బిజెపి సీనియర్ నాయకుడు మహిపాల్ రెడ్డి చాలామంది పెద్దలు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చి స్వామి వారి యొక్క ఊరేగింపులో పాల్గొని స్వామి వారి యొక్క ఆశీస్సులు తీసుకున్నారని, కమిటీ ప్రెసిడెంట్ అయిన టీవీ రావు బజరంగ్ సేన గణేష్ కమిటీ వారు తెలిపినారు,

# జగన్మోహన్ రెడ్డిని కలిసిన కనిగిరి ఇంచార్జి దద్దాల



కనిగిరిసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం జగన్ మోహన్ రెడ్డి కార్యాలయంలో కలిశారు. ఇటీవల మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ రాజీనామచేసి జనసేన పార్టీలో చేరడంతో జిల్లాలో ఆపార్టీలో అనిచ్చితినెలకొనింది. అంతేకాదు బాలినేని బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు పార్టీని వీడతరనే ప్రచారంజరగడంతో ప్రకాశంజిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇంచార్జిలు శుక్రవారం జగన్ మోహన్ రెడ్డిని కలిసి ఎట్టిపరిస్థితిలలో పార్టీ మారి వేరే పార్టీలోకి వెళ్ళమని పార్టీకి విధేయులుగా ఉండి 2029లో పార్టీ గెలిపేలక్ష్యంగా పనిచేస్తామని భరోసాఇచ్చినట్లు సమాచారం

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తున్న మంచి ప్రభుత్వం

## -సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :ప్రజల ఆకాంక్షల మేరకు సుపరిపాలన అందిస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్న మంచి ప్రభుత్వం మీ ముందుందని.. పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన కోరారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన విజయవాడ రామలింగేశ్వరనగర్లో ఇంటింటిని సందర్శించి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం అవ్వాతాతలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలకు పెన్షన్ను పెంచి అందజేయడం జరుగుతోందన్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలను ఆదుకోవాలన్న ఆలోచనతో అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి, రూ. 5కే భోజనం పెట్టి అమ్మలా ఆదుకుంటున్న ప్రభుత్వమిదని పేర్కొన్నారు. రైతుల కష్టాల్లో భాగంపంచుకొని వారిని కష్టాల నుంచి గట్టెక్కించాలని ధాన్యం కొనుగోలులో చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి రూ. 1,674 కోట్లను చెల్లించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. సొంత భూమిపై హక్కు పోతుందనే భయాందోళనలతో ఉన్న భూ యజమానుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దుచేసి భూహక్కులపై ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో మెగా డీఎస్సీ వేసి ఉద్యోగావకాశాలను కల్పించాలన్న సాహసోపేత నిర్ణయం తీసుకున్నది ఈ ప్రభుత్వమేనన్నారు. ఇటీవల అధిక వర్షాలు, వరదల వల్ల జిల్లా అతలాకుతలం అయిందన్నారు. ముఖ్యంగా విజయవాడ నగరం బుడమేరు ముంపుతో రాత్రికిరాత్రి జలమయమైన సంఘటనను తెలుసుకొని అప్పటికప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హుటాహుటిన క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గమనించి, బాధితులకు అండగా నిలిచి వారిని అన్ని విధాలా ఆదుకోవాలనే లక్ష్యంతో కలెక్టర్ కార్యాలయాన్నే సచివాలయంగా మార్చుకొని రేయింబవళ్లు నిద్రాహారాలు మాని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, మంత్రివర్గాన్ని, శాసనసభ్యులను, ఇతర ప్రజాప్రతినిధులందరినీ నగరానికి రప్పించారన్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రజాప్రతినిధి, ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించి బాధితులకు సంపూర్ణ సహాయసహకారాలు అందేవరకు విశ్రమించని ముఖ్యమంత్రి నేతృత్వంలో తీసుకున్న చర్యలు ఇది మంచి ప్రభుత్వమనేదానికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం వినూత్న పథకాలను అమలుచేస్తుందని.. వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కలెక్టర్ సృజన స్థానిక ప్రజలకు సూచించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే ఐదు వేల రూపాయల లాభాల వాటా....

## -చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం చిత్తశుద్ధిమూలంగానే కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా.....

## -ఇదే రకంగా వేతనాల పెంపుపై కూడా నిర్ణయం తీసుకోవాలి....

## -ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు...



రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు వేల రూపాయల లాభాల వాటా ప్రకటించడం కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య విజయంగా భావిస్తున్నాం, ఈ విజయానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చిత్తశుద్ధి ఎంతో ఉంది. అనేక సందర్భాల్లో చైర్మన్ ని కలిసినప్పుడు కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అన్ని సంఘాల పోరాట ఫలితం, కార్మికుల ఐక్యత స్ఫూర్తితో ఈ లాభాల వాటా అనేది సాధ్యమైంది. ఇదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై కూడా నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచే విధంగా, వారి జీవితాల్లో వెలుగులు తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. 2013 నుంచి రావలసిన హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం ,కాంట్రాక్టు కార్మికుల వేతనాలను మిగిల్చుకున్నది. ఆ వేతనాల మిగులే నేడు సింగరేణి వస్తున్న లాభాలు. వాస్తవంగా పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 50 శాతం మీద లాభాల వాటా చెల్లించాల్సి ఉండగా, 5000 రూపాయలు మాత్రమే ప్రకటించింది. అయినప్పటికీ ఒక హక్కు సాధించిన విజయంగా మేము భావిస్తున్నాం. భవిష్యత్తులో వేతనాల పెంపుకు కాంట్రాక్ట్ కార్మికులంతా ఐక్య పోరాటాన్ని సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం అని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ ఐఎఫ్టియు యునియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి , ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ ఐఎఫ్టియు యునియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ తెలిపారు.



# చింతవనం కాలనీలో పౌష్టికాహార మాసోత్సవం



నార్పల సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని చింతవనం కాలనీలోని అంగన్వాడి కేంద్రం 2లో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ భారతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు ఆకుకూరలు, చిరుధాన్యాలు, పౌష్టి కాహారం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు మధుమాలిని, సునాలిని, కోఆర్డినేటర్ లావణ్య, అంగన్వాడి కార్యకర్తలు విమల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం

## -ఒకేచోట అందుబాటులో 13 బ్యాంకుల కౌంటర్లు

## -అక్కడికక్కడే రీషెడ్యూల్తో పాటు కొత్త రుణాల దరఖాస్తుల పరిష్కారం.

## -ఫెసిలిటేషన్ కేంద్రం సేవలను ముంపు బాధితులు సద్వినియోగం చేసుకోవాలి

## -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన





ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బ్యాకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని.. బాధితులు ఈ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన బ్యాంకింగ్ సేవల ఫెసిలిటేషన్ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్తో కలిసి కలెక్టర్ డా. జి.సృజన సందర్శించారు. ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా ముంపు ప్రభావిత ప్రజలకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను మెరుగ్గా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. సేవలు అందించేందుకు వీలుగా వివిధ దరఖాస్తులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ బీమా సేవలకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం విజయవంతమైన నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకూ ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని.. ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు, అక్కడికక్కడే దరఖాస్తుల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన ఫాలో-అప్ కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇందులో మొత్తం 13 బ్యాంకులు యూబీఐ, ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంకుల ప్రతినిధులు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. రుణాల రీషెడ్యూల్ అవకాశాన్ని పొందడంతో పాటు వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలు వంటి సేవలు పొందొచ్చని తెలిపారు. చాలా తేలిగ్గా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ సృజన తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) ఏజీఎం డి.శ్రీనివాస్, యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్ ఐఎస్-ఎస్ మూర్తి, ఎల్డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా క్రీడా పోటీలు



నార్పల సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర క్రీడా ప్రాంగణంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 బాల, బాలికలకు వివిధ క్రీడా అంశాల్లో క్రీడల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, కోకో, సెటిల్, చెస్ క్రీడలను నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక జరుగుతుందని ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మల్లికార్జున, ఉగాది నాయక్, కాటమయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, శ్రీదేవి, సుజాత పర్యవేక్షించారు.

# పచ్చధనం తోనే పర్యావరణానికి రక్షణ



నందలూరు,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో సౌభాగ్యమ్మ పేర్కొన్నారు. శుక్రవారం టీవీ పురం గ్రామ పంచాయతీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బయన బోయిన లక్ష్మీదేవి, బీసీ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు భాస్కర్ యాదవ్ ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సౌభాగ్యమ్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ దిలీప్ కుమార్, పంచాయతీ సెక్రటరీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ తులసి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలో డస్ట్ బిన్ల పంపిణీ



రేపల్లె సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సొంటి శ్రీనివాసరావు తెలియజేశారు శుక్రవారం నియోజకవర్గంలోని అడవులదీవి పంచాయతీలో అడవులదీవి గ్రామంలో స్వచ్ఛతకి భారత్ లో భాగంగా తడి చెత్త ,పొడి చెత్త క్లీన్ చేయించి బ్లీచింగ్ చల్లించి షాపులకు డస్ట్ ఫిన్లు సొంటి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది .ఇందులో భాగంగా పంచాయతీ స్టాఫ్ .వైస్ ప్రెసిడెంట్ ఆలిన్ ,వీరంకి నాగబాబు, నెంబర్ నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజలు దస్తి బిన్లలో తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని ఆయన కోరారు

# చెట్ల పోతరం వినాయకుడి లడ్డు కైవసం చేసుకున్న మాజీ ఎంపీటీసీ జనాభాయ్ అక్షరాల లక్ష ఆరు వేల రూపాయలు



సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ చెట్ల పోతారం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ గణనాథుడి లడ్డు కైవసం లడ్డు వేలం పాటలో అక్షరాల లక్ష ఆరువేల రూపాయలు మాజీ ఎంపీటీసీ బోరోధ జనాభాయ్ వేలం పాటలో కైవసం చేసుకోవడం జరిగింది ఆ గణనాథుడి ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను నా గ్రామ ప్రజలు మరియు బంధుమిత్రులు అందరూ చల్లగా చూసుకోవాలని ఆ గణనాథుని వేడుకుంటున్నాను

# కూటమి వందరోజుల పాలనపై సంబరాలు

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

-వందరోజుల పాలన అత్యద్భుతం

-ప్రజల్లో అభద్రతాభావం తొలగింది

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసింది. వందరోజుల పాలన అత్యద్భుతమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వారం రోజులపాటు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. శుక్రవారం కంచికచర్ల మండలం బత్తినపాడులో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఐదేళ్లు రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ.. అభివృద్దే కంకణంగా... ఇచ్చిన హామీలను ఒక్కొటిగా నిజం చేస్తూ.. వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం ఈ వందరోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రక టించింది. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసింది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోంది. ఇంటింటికి కుళాయిపైనా సమీక్షించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా ఇప్పటికే అధ్యయనం దాదాపు పూర్తిచేసిందని తెలిపారు. శుక్రవారం నుంచి ఆరు రోజులపాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట ఎమ్మెల్యేలు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టామన్నారు. కేంద్రం, రాష్ట్రం చేసిన పనుల వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతోందనే విషయాన్ని చెప్పడంతోపాటు భవిష్యత్తులో చేయబోయే కూటమి ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకరాలు, ఎంపీ పురందేశ్వరి ఇప్పటికే పిలుపునివ్వడంతో అన్నిచోట్లా ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేవిధంగా ఈ కార్యక్రమం సాగేందుకు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిసిలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు

-సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు కూటమి నేతలు క్షీరాభిషేకం

-తెలుగుదేశం పార్టీకి తొలి నుంచి వెన్నుదన్నుగా ఉన్న బీసీలు

-చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం హర్షణీయం

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) :బిసిలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి సిఫార్సు చేస్తూ బుధవారం కేబినెట్‌లో తీర్మానం చేయడం పట్ల సిఎం చంద్రబాబుకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నందిగామ పట్టణం కాకానీ నగర్ కార్యాలయంలో కూటమి నేతలతో కలసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, బిసిలకు టిడిపితోనే మేలు కలుగుతోందన్న విషయం మరోసారి రుజువైందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు మొదటి నుంచీ అండగా వున్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు తేవడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమలైన ఎన్టీఆర్ విదేశీవిద్య, విద్యోన్నతి పథకాలను పునరుద్ధరించాలని కూడా సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు లబ్ధిదారులుగా ఉన్న పథకాల నిబంధనల్లో మార్పులు చేయాలని, ఎక్కువ మందికి లబ్ధి కలిగేలా నిబంధనలు సవరించాలని ఆయన చెప్పారని గుర్తు చేసారు.. 26 జిల్లాలకు సంబంధించి ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మాణాలు చేపట్టాలని, దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని కూడా సీఎం సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంగ్లీషు భాష పై పట్టు సాధనకు కృషి చేయాలి




కోటపల్లి సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీషు భాష పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని మండల విద్యాధికారి చంద్రప్పన్నారు. కోట్ పల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో 65 మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు ఓరియంటేషన్ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శిక్షణ పొందా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్లభాషపై పట్టు సాధించేలా నిష్ణాతులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ అరుణ్ కుమార్, రిసోర్స్ పర్సన్ జయశ్రీ, నరేష్, అఖిల, లావణ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ముగిసిన హిందీ భాష వారోత్సవాలు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 14 నుండి ప్రారంభమైన హిందీ భాష వారోత్సవాలు నేడు తిప్పడం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగిసినట్లు హిందీ అధ్యాపక్ మంచ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాష వారోత్సవాలపై విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. హిందీ భాష విశిష్టతపై విద్యార్థులకు వివరించారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస ,వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించామని ఇందులో విజేతలు అయిన వారికి బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి చంద్రశేఖర్ మహేష్ శేఖర్ అరవింద్ లక్ష్మి పాల్గొన్నారు.

## చెవిరెడ్డి ఆధ్వర్యంలో జగన్ ను కలిసిన వైసీపీ నేతలు



ఒంగోలు సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ప్రకాశంజిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశంజిల్లా నేతలు శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. ఇటీవల జిల్లాపార్టీ మాజీ అధ్యక్షులు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ పార్టీకి రాజీనామ చెయ్యడంతో ఆపార్టీ నాయకత్వంలో గందరగోళం నెలకొనింది. ఈనేపథ్యంలో జిల్లా నేతలందరు వైసీపీకి అండగా ఉంటారని అదినాయకుడుకి జిల్లా నేతలు చెప్పినట్లు సమాచారం. జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వారిలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచెపల్లి వెంకాయమ్మ, దర్శి, యర్రగొండపాలెం ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, నియోజకవర్గం ఇంచార్జిలు ఆదిమూలపు సురేష్, దద్దాల నారాయణ యాదవ్, కుందూరు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు ఉన్నారు

## అంగన్వాడి సెంటర్ టూ లో హ్యాండ్ వాష్ కార్యక్రమం


టీచర్ ఆర్ సువర్ణ



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండలంలోని గ్రామం జయగిరిలో అంగన్వాడి సెంటర్ 2 లో హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం అంగన్వాడి టీచర్ ఆర్ సువర్ణ మాట్లాడుతూ చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా కడుకోవాలని పిల్లల తల్లులకు తెలియజేస్తూ చేతులను ఐదు పద్ధతులలో శుభ్రంగా ఎలా చేసుకోవాలో వారికి చేతులను కడుక్కుంటూ చూపెడుతూ అవగాహన పరచడం జరిగింది చేతుల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని తెలియజేశారు ముఖ్యంగా మీరు పాలిచ్చే తల్లులు కాబట్టి రోజువారి స్నానం చేయాలి, ఉతికిన బట్టలన్నీ వేసుకోవాలి, పిల్లలకు పాలు ఇచ్చే టైంలో మీ చేతులను శుభ్రపరచుకొని ఆ తర్వాతనే పిల్లలకు పాలు పట్టించాలి ఎందుకంటే మీరు వివిధ రకాల ఇంటి పనులు నిత్యం చేస్తుంటారు కాబట్టి మీ చేతుల ద్వారా మీ ద్వారా పిల్లలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి కాబట్టి మీరు మీ పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, అవసరం నిత్యం చేతులను శుభ్రంగా కడుక్కోవడం, ఇలాంటివి మీరు అలవాటు చేసుకోగలిగితే మీరు మీ పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి సంస్థ లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 5000 చెల్లించుట కై చర్చించి ఒప్పించిన ఘనత కాంగ్రెస్ దే.....

-మద్దెల శ్రీనివాస్...



సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సింగరేణి సంస్థ వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు లాభాల వాటాగా కార్మికులకు చెల్లించుటకు యాజమాన్యం అంగీకరించిందని, తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ,కార్యదర్శి రాసకట్ల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో దాదాపు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని సింగరేణి సంస్థ వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల ప్రత్యక్ష పాత్ర ఉందని, వారికి లాభాల వాట చెల్లించాలని కొన్ని యూనియన్ నాయకులు అనేక ధపాలు పోరాటాలు నిర్వహించిన యాజమాన్యం, కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించలేదని, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా కాంగ్రెస్ పెద్దలు ఐఎన్టియుసి పెద్దలు పలుమార్లు చర్చించి ,ఒప్పించిన ఘనత కాంగ్రెస్,ఐఎన్టియుసిదే అని , కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల్లో వాటా చెల్లించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ,కాంగ్రెస్ పార్టీ పెద్దలు బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ గడ్డం వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ సహకారాలతో వారందరి అభ్యర్థన మేరకు కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాగా 5000 రూపాయలు చెల్లించుటకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పుడు ఉన్న అరకొర సౌకర్యాలు కూడా గతంలో టి సి కె ఎస్ గుర్తింపు సంఘం గా ఉన్న కాలంలోనే కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించుట, సి ఎం పి ఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గతంలో ఉన్న గుర్తింపు కార్మిక సంఘాలు కాంట్రాక్టు కార్మికుల శ్రేయస్సు కోసం ఏనాడు మాట్లాడలేదని, నేడు గుర్తింపు సంఘం గా గెలిచిన టి సి కె ఎస్,కాంగ్రెస్ పెద్దల సహకారంతో కాంట్రాక్ట్ కార్మికుల కోసం లాభాల చెల్లించే విధంగా కృషి ఫలితంగానే ఈనాడు యాజమాన్యం లాభాల్లో వాటాగా కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు చెల్లించుటకు అంగీకరించిందన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా కల్పించిన ఐఎన్టియుసి మినిమం వేజ్బో ర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి కాంటాక్ట్ కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అర్జి -1 అధ్యక్షులు సరిగమల మధు,అర్జీ -2 అధ్యక్షులు కమటం సందీప్, యూనియన్ నాయకులు రాసకట్ల భాస్కర్, రామగిరి శ్రీనివాస్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల కూటమి ప్రభుత్వ పరిపాలనపై ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ

-ముమ్మాటికీ ఇది మంచి ప్రభుత్వం

-తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయతీ చైతన్యనగర్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తైన సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించడం జరిగింది. నిరుద్యోగులకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్,లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,పింఛన్లు3000 నుండి 4000 పెంపు,వికలాంగులకు 6000వరకూ పెంపు,రైతులకు ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు,ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు జమచేయడం,పంచాయితీలకు నిధులు విడుదల వంటి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో చేయడం జరిగుతూ ప్రజలకు మంచి జరుగుతుంది కాబట్టి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు వివరించడం జరిగిందని రాజవొమ్మంగి మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు తెలిపారు



ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్,పంచాయతీ కార్యదర్శి పావని, సచివాలయ ఉద్యోగులు ఆనంద్, ప్రవీణ్, ప్రసన్న, దుర్గాదేవి,నాగమణి, చెక్కా పండుబాబు,తెడ్ల రాంబాబు,కంఠపురెడ్డి వీరబాబు(శ్రీను), చవల కుమార్, గణజాల మల్లిఖార్జున్,లకంసాని మల్లిబాబు, గణజాల వెంకటేశ్వరరావు, గణజాల నారాయణరావు,గూడెం మల్లి,తెలనాకుల సత్తిబాబు,అంకబాబు,సతీష్,కంటపురెడ్డి సత్తిబాబు, చైతన్యనగర్ యూత్,మహిళలు పాల్గొన్నారు

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ.



పొన్నూరుసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆరెమండ గ్రామంలోని వరద బాధిత కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు కూటమి శ్రేణులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొని బాధితులకు నిత్యవసర సరుకులు అందించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు అద్దేపల్లి సురేష్, జనసేన పార్టీ అధ్యక్షుడు దుర్గంపూడి శ్రీనివాసరావు, గరికపాటి సాయిబాబు, రామయ్య, శ్రీమన్నారాయణ, సైదులు, పాముల బాబు, గుర్రాల సాంబశివరావు ,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో అభ్యంతరాల స్వీకరణకు నేడు చివరి రోజు

వనపర్తి జిల్లా డిపిఓ సురేష్ కుమార్





అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఓటరు జాబితాలో పేర్లు సవరించుకునేందుకు అభ్యంతరాల స్వీకరణకు నేడు చివరి రోజు అని వనపర్తి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఎంపీవో నరసింహులు తో సమావేశమయ్యారు. ఓటర్ జాబితాలో పేర్లు సవరించుకునేందుకు నేడు చివరి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఎవరైకైనా అభ్యంతరాలు ఉంటే సాయంత్రం వరకు హెల్ప్ డెస్క్ వద్ద దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

### డిపిఓ ను సన్మానించిన ఎంపీడీవో

ఇటీవలే వనపర్తి జిల్లా పంచాయతీ అధికారిగా విధులు చేపట్టిన సురేష్ కుమార్ అమరచింత ఎంపీడీవో కార్యాలయానికి రాగా ఆయనను ఎంపీడీవో శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. గతంలో కూడా సురేష్ కుమార్ వనపర్తి జిల్లాలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎనిమిది నెలల పాటు సిద్దిపేటకు బదిలీపై వెళ్లారు. అనంతరం మళ్లీ వనపర్తి జిల్లాకే ఆయనను పోస్టింగ్ ఇవ్వగా ఆయన విధుల్లో చేరిన అనంతరం అమరచింత మండల కేంద్రానికి ఓటరు సవరణ జాబితా అభ్యంతరాల స్వీకరణ పై అధికారులతో చర్చించేందుకు వచ్చారు. ఇదే పద్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎం పి ఓ నరసింహులు సిబ్బంది ఎండి గౌస్ తో పాటు కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలలతో డిపిఓను ఘనంగా సన్మానించారు.

## గుర్తు తెలియని వ్యక్తులు ఆత్మహత్యాయత్నం.





పొన్నూరు సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామ శివారు పంట పొలాల్లో శుక్రవారం గుర్తుతెలియని ఇద్దరు ఆడ మగ వ్యక్తులు పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. గ్రామస్తులు గ్రామ విఆర్ఓ కు విషయం తెలపగా వీఆర్వో చేబ్రోలు పోలీసులకు సమాచారం అందించారు. చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురిని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పోషణ వారోత్సవాల సందర్భంగా ,అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించిన- అంగన్వాడీ టీచర్స్.....





రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : అంతర్గాం మండల కేంద్రంలోని మర్రిపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ వారోత్సవాల సందర్భంగా, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం, గర్భిణీలకు శ్రీమంతాలు, ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా పెద్ద పెల్లి పీడీ, అంతర్గాం మండల స్పెషల్ ఆఫీసర్ రాఫూ ఖాన్, సిడిపిఓ అలేఖ్యపటేల్ హాజర్ కావడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి పిడి, అంతర్గాం మండల స్పెషల్ ఆఫీసర్ రాఫూఖాను, సిడిపిఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతూ. పోషణ వారోత్సవాల సందర్భంగా మండలంలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రతి ఒక్కరు కూడా పోషణ మాసం సందర్భంగా పోషణ వారోత్సవాలు నిర్వహించి గర్భిణీలకు ,బాలింతలకు, పిల్లలకు తగిన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఎ విధంగా ఉండాలో తప్పకుండా ప్రతి ఒక్కరు గ్రామంలో అవగాహన కల్పించాలని, అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్స్ , ఆశ వర్కర్లకు ఆయలకు తెలపడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు చీర గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు పెట్టి శ్రీమంతం చేసి పిల్లలకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం అలాగే అంతర్గాం మండల తాజా మాజీ ఎంపీపీ దుర్గం విజయ ఎంపీపీ పదవి కాలం అయిపోవడంతో అంగన్వాడి టీచర్స్ ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి పిడి, అంతర్గాం స్పెషల్ ఆఫీసర్ రాఫూ ఖాన్ ,సిడిపిఓ అలేఖ్యపటేల్, తాజా మాజీ ఎంపీపీ దుర్గం విజయ ,స్కూల్ టీచర్స్, సూపర్వైజర్ అంజలి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కమిటీ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో విజన్ 47 సమావేశం

నార్పల సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి దివాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం విజన్ 47 ప్రణాళిక పై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆర్టిసి సంస్థకు చెందిన అధికారులు కూడా హాజరయ్యారు. విజన్ 47 ప్రణాళిక తయారీలో మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీడీవో దివాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిష్టయ్య, ఏవో చిన్న వీరస్వామి, ప్రభుత్వ వైద్యులు ప్రవీణ్ కుమార్, ఆర్టీసీ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ వినయ్ కుమార్, బస్టాండ్ మేనేజర్ మూర్తి, ఏపీఎం తిప్పమ్మ ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా కానుక...

### -33 శాతం లాభాల బోనస్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు....

### -కార్మికుల పక్షాన ప్రభుత్వానికి సీఎండీ, కార్మిక సంఘాలు, అధికారుల సంఘాల కృతజ్ఞతలు...





రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా.. మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి సచివాలయంలో లాభాల బోనస్ను ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటా గా చెల్లిస్తుండగా , ఒక్కొక్క కార్మికుడు సగటున రూ. 1,90,000 వరకు అందుకోనున్నాడు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్ గా నిలువ నుంది. అలాగే సింగరేణి చరిత్రలో తొలిసారిగా సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

గతం కన్నా 85 కోట్లు అధికం...

2022 -23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతం తో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా, ఇప్పుడు 33%తో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది అప్పటి కన్నా 85 కోట్లు అధికం. అప్పుడు కార్మికులు సగటున ఒక లక్ష 70 వేల రూపాయలు లాభాల బోనస్ గా అందుకోగా ఇప్పుడు సగటున ఒక లక్ష 90 వేల రూపాయలు అందుకోబోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ.4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది.

నాడు లాభాల బోనస్ రూ.2782%ా% నేడు దాదాపు 2 లక్షలు

1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది.1999 -2000 సంవత్సరం లో తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10% అనగా 30 కోట్లను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. నాడు కంపెనీలోఉన్న ఒక లక్ష 8 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనూ లేదు.. నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. దీనితో లాభాల వాటా బోనస్ను ప్రతీ ఏడాది పెంచుతూ కార్మికులకు పంపిణీ చేస్తున్నారు. 2013-24లో లాభాల బోనస్ 20 శాతాని కి పెరిగింది. అప్పుడు సగటున కార్మికుడు 13,751 రూపాయలు లాభాల వాట బోనస్ గా స్వీకరించాడు. 2021- 22 నాటికి ఇది 30 శాతానికి చేరుకోగా సగటున కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందింది. ఈ ఏడాది సింగరేణి చరిత్ర లోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1,90,000 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు.

తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి కూడా బోనస్...

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికుల కూడా లాభాల బోనస్ను చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.. కంపెనీ లో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్ను చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది.

భహుముఖ వ్యాపార విస్తరణ

ఈ ఏడాది వచ్చిన 4701 కోట్ల రూపాయల లాభాలలో 2289 కోట్ల రూపాయాలను కంపెనీ విస్తరణ , అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కంపెనీ ఆర్థిక సుస్థిరత, భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు.. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్తు 1,000 మెగావాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం కల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో తెలంగాణ జెన్కో భాగస్వామ్యంలో 800 మెగావాట్ల ప్లాంట్ను ,ఒడిశాలో 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ప్రణాళికలను రూపొందించి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో వీకే ఓసీ, గోలేటి ఓసీ, నైనీ ఓసీలను ఈ ఏడాది ప్రారంభించనున్నట్లు, తద్వారా ఏడాది ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నులకు చేరుకోనుందన్నారు. అలాగే నూతన సీహెచ్పీల నిర్మాణం, కార్మికుల సౌకర్యార్థం క్వార్టర్లు, కార్మికుల పిల్లల కోసం సింగరేణి పాఠశాల ఆధునికీకరణ, రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ, క్యాథ్ ల్యాబ్ల ఏర్పాటు, క్యాంటీన్ల ఆధునికీకరణ, హైదరాబాద్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలతో కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉందని, కాబట్టి కార్మికులు, అధికారులు సమర్థంగా పనిచేస్తూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేసి సంస్థను ఆదర్శవంతమైన కంపెనీగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేంసాగర్ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు లక్ష్మీ పతి గౌడ్, జీఎంలు సుభానీ, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా ను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి కార్మికుల తరపున సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థలో గల 41,500 మంది కార్మికులు, అధికారులకు ఈ బోనస్ ను దసరా పండుగకు ముందు చెల్లించేందు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బంది, ఆర్థిక శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ని పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన సి ఎం డి బలరాం నాయక్ ....



రామగుండం సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : కార్మికుల సమిష్టి కృషి యూనియన్ల, ప్రభుత్వ సహకారంతో సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరానికి 70.02 మిలియన్ టన్నుల ఉత్పత్తి 37,500 కోట్ల టర్నోవర్ తో 2412 కోట్ల నికర లాభాలు సాధించినందుకు గాను, మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో 33% అంటే 796 కోట్లు కార్మికులకు చెల్లించినందుకు గాను,సగటున ఒక్కో కార్మికునికి 1,90,000 /- ప్రకటించినందుకు, రాష్ట్ర ప్రభుత్వము కాంట్రాక్ట్ కార్మికుల కు 5000 రూపాయల బోనస్ ప్రకటించినందుకు సి ఎం డి బలరాం నాయక్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ని పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్.

## గిరిజన ఆశ్రమ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై ఎస్ఐ అవగాహన



వేటపాలెం,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : మండలంలోని రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్ లో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. మైనర్ బాలికలపై కామాంధుల కళ్ళు పడుతున్నాయని, తప్పు జరగకుండా ఉండాలంటేగుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై బాలికల్లో అవగాహన తప్పనిసరి అన్నారు. ఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు ఉన్న పోలీసులను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాకుమానులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్



కాకుమానుసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని కాకుమాను గ్రామంలో నన్నపనేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ అండర్-14, అండర్ -17 క్రీడా పోటీలను మండల విద్యాశాఖాదికారి కె. ఎఫ్. కెన్నడి ప్రారంభించారు.ఈ గెమ్స్ లో కాకుమాను, రేటూరు , చిన్న లింగాయపాలెం, కొమ్మూరు గరికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థి ,విద్యార్థులు పాల్గొని ,వాలీబాల్ , కబడ్డీ ,కోకో ,యోగ, షటిల్ బ్యాట్మెంటన్,వ్యక్తిగత క్రీడలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు పంపించడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ మండల కో- ఆర్డినేటర్ ఎం.విల్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సత్యం,ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలలో సి.ఎన్.సి మెషిన్ పై వర్క్ షాప్




వేటపాలెం,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సి.ఎన్.సి మెషిన్ పై వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం లోని 3, 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టెక్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని, ఈ వర్క్ షాప్ లో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టెక్ ఫోర్ సంస్థ ప్రతినిధి జీ కార్తీక్ విద్యార్థులకు ఉపయుక్తంగా సి.ఎన్.సి మిషన్ పై పలు రకాల డిజైనింగ్ వర్క్స్ ఎలా చేయాలో, ఇండస్ట్రీలలో వివిధ రకాల అప్లికేషన్స్ లను ఎలా ఉపయోగిస్తారు విపులంగా వివరించడం జరిగిందన్నారు. అనంతరం అక్రిడేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే డిజైనింగ్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలపై అవగాహన కలిగి ఉండటం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మీ తులసి, ఉపాధ్యాయులు పి రాంబాబు, ఎం సురేష్ పాల్గొన్నారు

## పోక్సో అత్యాచార కేసులో నిందితుడికి 25 సం.లు కఠిన కారాగార శిక్ష

### 11000/, జరిమానా విధించిన కాకినాడ స్పెషల్ పోక్సో కోర్టు

రాజవొమ్మంగి,సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ. 15.10.2020 న నమోదైన కేసులో నిందితుడైన గునూరు వరహాలబాబు పై గౌరవ కోర్టు వారు తీర్పు వెల్లడించారని శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ తెలిపినట్లు రాజవొమ్మంగి పోలీసు వర్గాలు తెలియజేశారు వాటి వివరాలు ఇలా ఉన్నాయి

**తేది. 14.10.2020 రాత్రి 10.00 గంటలకు**

యర్రంపాడు గ్రామంలో పిర్యాదు ఇంటి వద్ద, పిర్యాదు కుమార్తే (6) మంచం పై పడుకుని ఉండగా ఆదే గ్రామానికి చెందిన గునూరు వరహాలబాబు మానభంగం చేస్తుండగా ఫిర్యాదు మరియు ఆమె భర్త ఇంటి వద్ధకు వచ్చి చూసే సరికి ముద్దాయి అయిన గునూరు వరహాలబాబు అక్కడ నుండి పారిపోయాడు సదరు విషయం పై బాదితరాలు తల్లి అయిన తమధాల గంగా భవాని రాజవొమ్మంగి పోలీసు స్టేషన్లో పిర్యాధు చేయగా అప్పటి రాజవొమ్మంగి ఎస్ఐ టిజిఎన్ ప్రసాద్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలుపుతూ ఈ కేసును అప్పటి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎస్సీ ఎస్టీ సెల్-2 కాకినాడ జి ఏలియా సాగర్ నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారని తదుపరి విచారణ పూర్తయిన తర్వాత స్పెషల్ పోక్సో కోర్టు కాకినాడ, ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి ముద్దాయి అయిన గునూరు వరహాలబాబుకు 25 సం.,లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ రూ.11,000/- జరిమానాతో తీర్పు వెల్లడించారని, మరియు రూ.7,00,000/- బాదితరాలు కి నష్ట పరిహారంగా ఇవ్వాలని స్పెషల్ పోక్సో కోర్ట్ కాకినాడ వారు తీర్పునిచినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో స్పెషల్ పి.పి శ్రీ పితాని శ్రీనివాస రావు వారి వాదనలు సమర్థిస్తూ, గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు కాకినాడ వారు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందని జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ దర్యాప్తు అధికారి అయిన డిఎస్పీ జి. ఏలియా సాగర్ మరియు వాదనలు వినిపించిన స్పెషల్ పి.పి శ్రీ పితాని శ్రీనివాస రావు ని రాజవొమ్మంగి సిఐ,ఎస్ఐ, పోలీసు సిబ్బందిని కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని,సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించినట్లు రాజవొమ్మంగి పోలీసు స్టేషన్ వర్గాలు తెలియజేశారు

## ఈ పంట నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథ్



వేటపాలెంసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఈ పంట నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రామన్నపేట రెండవ రైతు సేవా కేంద్రంలో ఏఈఓ, వీఐఏ, విహెచ్ఎ లతో సమావేశం నిర్వహించి ఖరీఫ్ పంట సీజన్ జరుగుతున్నందున రైతులకు ఈ పంట వల్ల లాభాలను తెలియజేసి త్వరితగతిన ఈ పంట, ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే ఈ పంట నమోదుకు సెప్టెంబర్ 25 తో ముగియనుందని రైతులకు తెలియపరచాలన్నారు. ఈ సందర్భంగా రైతులను ఈ పంట నమోదుకు వ్యవసాయ సహాయకులకు సహకరించి నమోదును నూరు శాతానికి పెంచవలసిందిగా కోరారు. అలాగే సమావేశంలో పొలం పిలుస్తుంది, పంట కోత ప్రయోగం గురించి, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ గురించి చర్చించడం జరిగింది అన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి డా.జమాల్ ఖాన్ బియ్యం వితరణ



ఎటపాకసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవా కార్యక్రమానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమానికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీ వారికి అందజేశారు. సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దైవం ఒకటే అందరూ సుఖశాంతులతో ఉండాలని శాంతి భద్రతలను కాపాడుకోవాలని సోదర భావాన్ని పెంపొందించుకోవాలని అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రశాంతమైన శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని డా.జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరారు.

## రైతులందరు ఈ కే వై సీ చేయించుకోవాలి - ఎ ఓ కిరణ్మయి



కాకుమాను సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : పురుగుమందుల నాణ్యతా పరీక్షా కేంద్రాలను పొన్నూరు ఎడిఎ సి. హెచ్. తిరుమల దేవి మండలంలోని బి కె పాలెం, గరికపాడు , చినలింగాయపాలెం , కె బి పాలెం, గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను శుక్రవారం సందర్శించడం జరిగినది . అనంతరం మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ క్రాప్ బుకింగ్ ఈ కే వై సీ జరుగుతూ ఉందని రైతులు అందరూ తప్పనిసరిగా ఈ నెల 23 వ తేదీ సోమవారం ఆఖరు తేదీ అని ఈ లోపు రైతుల అందరూ ఈ కే వై సీ చేయించుకోవాలని రైతులకు తెలియచేశారు. ఈ కే వై సీ చేయించు కోవడం వల్ల ప్రభుత్వ పథకాలు రైతులకు అందుతాయి అని తెలియ చేసారు. కార్యక్రమంలో ఆయా గ్రామ వి ఎ ఎ లు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం..



పొన్నూరు సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం 7వ వార్డు డివిసి కాలనీలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని వంద రోజుల పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి ఐన సందర్భంగా చేసిన అభివృద్ధి ఇంటింటికీ ప్రచారం



ఎటపాక సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రంపచోడవరం నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్ ఆదేశాల మేరకు కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రతి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి వివరించే కార్యక్రమాన్ని శుక్రవారం కూటమి నాయకులు మరియు సచివాలయ సిబ్బందితో కలిసి త్రిపురపెంటవీడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. పేదలకి ఇచ్చిన హామీ ప్రకారం 4000 రూపాయలు పెన్షన్ మరియు జగన్మోహన్ రెడ్డి భూ సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన నల్ల చట్టాన్ని రద్దుచేసి పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు నెలకొల్పడం ఇటువంటి కార్యక్రమాలు ఇంటికి వెళ్లి పాంప్లెట్ రూపంలో వారికి అందజేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఎటపాక మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు మారాసు గంగాధర్, త్రిపురపెంటవీడు గ్రామ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్,ఉప సర్పంచ్ గద్దల మణి కుమారి,పంచాయతీ కార్యదర్శి శిరీష, స్థానిక నాయకులు నల్లజర్ల శ్రీనివాసరావు,దుద్దుకూరి నగేష్,కిరణ్, కుసుమరాజు వెంకటరత్నం,దారా సంతోష్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తయిన సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరణ




రాజవొమ్మంగి, సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద వందరోజుల కూటమి ప్రభుత్వ పరిపాలనపై కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు మీ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిపి వెళ్లి డోర్ పోస్టర్ అతికించి కరపత్రాన్ని వారి చేతికిచ్చి ఈ వంద రోజుల్లో మన ప్రభుత్వం సాధించిన విజయాలను వారికి వివరించాలని కోరారు చివరి రోజైన 26వ తేదీన నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మనతో లోదొడ్డి వాతంగి చికిలింత పంచాయతీలలో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమానికి కావలసిన సామాగ్రి కరపత్రాలు స్టిక్కర్లు సచివాలయ సిబ్బంది వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ బొదిరెడ్డి త్రిమూర్తులు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు, బూత్ ఇంచార్జ్ చెక్కా లావరాజు,బూత్ ఇంచార్జ్ అద్దేపల్లి చిన్న రావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జిల్లా చిల్లా శ్రీనివాసరావు,కాకరపల్లి కృష్ణ,బొండపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై పట్టింపు లేకుండా అశ్రద్ధతో మండల కార్యాలయ అధికారులు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ లో ప్రభుత్వ భూములపై సమాచార హక్కు చట్టం హసన్పర్తి మండలం లో ఎమ్మార్వో ఆఫీస్ లో రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ అనే వ్యక్తి మండలంలో 16/7/24 దరఖాస్తు చేయడం జరిగింది కానీ తాసిల్దార్ కార్యాలయంలో అశ్రద్ధతో పట్టింపు లేకుండా పనులు చేయక పోవడం వలన సామాన్య రైతులు చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది నేను గత నెల రోజుల క్రితం పెట్టినటువంటి ఎల్లాపూర్ లోని సర్వే నెంబర్ 246లో గల భూమి ఎవరికైతే పట్టమార్పిడి వేసినారో, ఎవరెవరి పేర్లపై వీరికి ఎవరు అమ్మారో ఎవరు కొన్నారో తెలియాలని దానికి సంబంధించినటువంటి డాక్యుమెంట్లను ఆర్టిఐ ద్వారా అడగడంజరిగింది కానీ ఈ రోజు20/9/24 నేటికీ 64 రోజులు దాటిపోయినప్పటికీ ఏమి ప్రయోజనం లేకపోయింది చివరికి ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు చెప్పిన మాట ఏమిటంటే ఆఫీసులో ఈ భూమికి సంబంధించినటువంటి ఎలాంటి పత్రాలు ఆఫీసులో ఏమి లేవు అని నిర్ధారణ పేపరు ఇవ్వడం జరిగింది ఈ భూమికి సంబంధించిన ఎలాంటి పేపర్ లేనప్పుడు గ్రామంలోని ప్రభుత్వ బిల్డింగులు ఎలా కూల్చారు అని దీనికి ఎమ్మార్వో సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను, ఏ హక్కుతో గోదాం బంగులను నే లమట్టం చేశారు అప్పుడున్నటువంటి మినిస్టర్ సుబ్రహ్మణ్యంచే ప్రారంభించబడ్డ శిలాఫలకం ఆ స్థలంలో ఉన్నటువంటి చేపల చెరువులు ఎందుకు పూడ్చారు అప్పటి ఎమ్మార్వో ఎందుకు స్పందించలేదు ఈ పేపర్లు ఈ యొక్క మండల కేంద్రంలో ఎందుకు లేవు,ఏమైనాయి ఇప్పటికైనా ఈ స్థలం పైఎమ్మార్వో జిల్లా అధికారులు అయినటువంటి ఆర్డిఓ,కలెక్టర్, స్పందించి ఈ యొక్క సమాచారం పైన తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను కేవలం నాకే కాదు నాలాంటి సామాన్య ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇలాంటి సంఘటనలు మళ్లీ ఎప్పుడు జరగకుండా తక్షణమే స్పందించి అధికారులు త్వరితగతిన పనులు చేయాలని తెలియజేస్తున్నాను



## సాయి చంద్ లేని లోటు గత ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది

### రాష్ట్ర మాజీ గిడ్డంగుల చైర్ పర్సన్ రజిని సాయి చంద్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : తెలంగాణ మలి ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజానీకాన్ని ఉద్యమవైపు అడుగులు వేయించిన సాయి చంద్ మరణం తీరనిలోటని రాష్ట్ర మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్పర్సన్ రజిని సాయి చందు అన్నారు. సాయి చందు జయంతి వేడుకలను వనపర్తి జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం టిఆర్ఎస్ నాయకులు కళాకారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రజిని సాయిచంద్ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులు టిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపాల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ఎస్ఐ సురేష్ బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ సింగ్ నాగభూషణం గౌడు అక్కల నర్సింలు గౌడ్ హాజరయ్యారు. జయంతి వేడుకలకు హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడారు. పాలమూరు జిల్లాలోని మారుమూల్ పల్లె లో 20 సంవత్సరాల వయసులోనే తెలంగాణ మలి ఉద్యమంలో ఆయన గొంతుతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదారని అన్నారు. 25 నుండి 35 సంవత్సరాల వరకు ఉద్యమంలో ఉంటూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిని ఆకర్షించారని అన్నారు. రాష్ట్రమంతా సాయి చంద్ లేని సభ జరగలేదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సాయి చందు లేని సభలు బోసిపోతున్నాయని ప్రజలే అంటున్నారని ఆమె అన్నారు. సాయి చందు లేని లోటు గత ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందని ఆమె అన్నారు. అమరచింత పట్టణానికి తను కోడలునైన పిల్లల చదువుతూ హైదరాబాదులో ఉన్నానని ఏ కార్యక్రమం చేసిన అమరచింతకు వచ్చి మీతో కష్టసుఖాలు పంచుకుంటానని ఆమె అన్నారు. అమరచింత అంటేనే ఉద్యమాల పురిటి గడ్డని తన భర్త ఎప్పుడూ చెబుతూ ఉండేవాడని ఇక్కడ ఉండే ప్రతి దేవాలయం మసీదు ఇతర కులాల వృత్తులను ఆయన ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండేవారని అన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయనను తిరిగి తీసుకు రాలేకపోయినా ఆయన ఆశయాలను మాత్రం మనం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని ఆమె పిలుపునిచ్చారు. సాయి చంద్ జీవితాన్ని గురించి చైర్ పర్సన్ మంగమ్మ, ఎస్సై సురేష్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి చందు తండ్రి వీద వెంకట రాములు కౌన్సిలర్ రాజ్ కుమార్ కళాకారులు సత్యనారాయణ రాజశేఖర్ డిజె శేఖర్ తో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు..

## డ్రైనేజిలో వ్యర్థాలను తొలగించేందుకు శ్రీకారం



చీరాల సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : పట్టణ పరిధి లోని డ్రైనేజిలో వ్యర్థాలను తొలగించేందుకు బిల్డింగ్ ఫినలైజేషన్, ల్యాండ్ రెగ్యులేషన్ స్కీముల కింద ప్రభుత్వం ఏక కాలంలో మంజూరు చేసిన రూ.65.10 లక్షలు పనులను ఎమ్మెల్యే మాలకొండయ్య శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రానున్న రోజుల్లో చీరాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. చీరాలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మున్సిపల్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చీరాల మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, చీరాల తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు గజివల్లి శ్రీనివాసరావు, జనసేన బిజెపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కుకునూరు ముత్యాలమ్మ వారి దేవాలయం ముందు రావి చెట్టు నాటిన మండల అధ్యక్షులు మునిశెట్టి నాగు



కుకునూరు సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కుకునూర్ మండలం ప్రధాన సెంటర్లో గ్రామ శివారు ప్రాంతంలో వేంచేసి ఉన్న ముత్యాలమ్మ వారి దేవాలయం ముందుగా కుకునూర్ మండల అధికారులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో రావి, వేప చెట్టు లను నాటడం జరిగింది. ఉన్నటువంటి రావి చెట్టు నిద్రచేయడం వలన దాని ప్రదేశంలో రావి, వేప చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుకునూర్ మండల టీడీపీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఈ వో పి ఆర్ డి %జూంఅ% నర్సింహారావు డి ఆర్ ఓ కేసరి , జనసేన ఉపాధ్యక్షులు మొదుంపరపు వెంకన్నబాబు, మంత్రి గోపాలకృష్ణ, టీడీపీ నాయకులు ములిశెట్టి నరేష్ ,లంకల రాజు, సూర్యం, మాచర్ల శ్రీను,భద్రం,తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ప్రాణం ప్రాణం పోయినా కానరాని పశువైద్య అధికారులు..!!

-నాలుగు గ్రామాలకు ఒక పశువుల వైద్య అధికారి 15 రోజులకు ఒకగ్రామానికివచ్చుట.

-ఏ గ్రామంలో ఎప్పుడు ఉంటారో ఎవరిని అడగాలో తెలియదు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ మా పశువుల బాధలు ఎవరు తీర్చును..!!



కారాబాద్ జిల్లా ప్రతినిధి బ వికారాబాద్ జిల్లా కేంద్రంలో పశు వైద్యశాల లో స్థానిక డాక్టర్ పూర్ణచెందర్ రావు గారి నిర్లక్ష్యం వల గేదె (భరే )మృతి....... ఉదయం 10 గంటలకు కు బరెను వైద్యశాలకు తీసుకువొచ్చారు కానీ డాక్టర్ అందుబాటులో లేరు రైతు డాక్టర్ కి ఫోన్ చేయగా నేను మోమినపేట లో స్పీకర్ గారి వెంబడి వున్నాను నాకు రావడం వీళ్ళుకాదు అని సమాధానము ఇచ్చాడు మరి ఎలా సార్ బరే చనిపోతది అని అడగగా చనిపోని నేను ఎం చెయ్యాలి నీకోసం స్పీకర్ నీ వోధులుకొని రావాలా అని సమాధానము ఇచ్చారు వైద్యం అందక బరే సాయంత్రం 4గంటలకు మృతి చెందింది..

## మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా సురక్షిత నీటి సరఫరా..



రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలి.. ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉందని.. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు, అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు తెలిపారు.

బీజేపీకి షాక్.. కాంగ్రెస్?లో చేరిన మనోహర్ లాల్ ఖట్టర్ మేనల్లుడు

సీఎం మాట్లాడుతూ.. "ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైసీపీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పడాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటిని ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి". అని సీఎం తెలిపారు.

ఐదారేళ్లుగా లేనిది ఇప్పుడెందుకు? జానీ మాస్టర్ కేసుపై లేడీ కొరియోగ్రాఫర్ సంచలనం

" సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి, మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యం చేయండి. సురక్షిత నీటితో పాటు వేగంగా సరఫరా అయ్యేలా, లీకేజీలను పర్యవేక్షించడానికి వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలి. పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి మెయింటెనెన్స్ చేయడంతో పాటు ఏలాంటి క్వాలిటీ మెటీరియల్ వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలి." అని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

## ఐదంతస్తులు నేలమట్టం

నస్పూర్ మున్సిపాలిటీలో హైడ్రా తరహాలో భవనం కూల్చివేత

సర్వే నంబర్ 42లో ప్రభుత్వ భూమి ఆక్రమించి బిల్డింగ్ నిర్మించారంటున్న అధికారులు

బాధిత కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

విధులకు ఆటంకం కలిగించారని అన్నయ్య కుటుంబ సభ్యులపై కేసు



మంచిర్యాల, : నస్పూర్ మున్సిపాలిటీలో ఐదంతస్తుల భవనాన్ని గురువారం మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో సర్వేనంబర్ 42లోని ప్ర భుత్వ భూమిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేశారని, పలుమార్లు నోటీసులిచ్చినా పట్టించుకోలేదని, అందుకే కూల్చివేశామంటూ అధికారులు చెబుతున్నారు. గురువారం ఉదయం 6 గంటలకే జేసీబీలతో మున్సిపల్, పోలీసు అధికారులు భవనం దగ్గరికి చేరుకున్నారు. మొదట ఐదో ఫ్లోర్‌లో నివాసముంటున్న ఆ ఇంటి యాజమాని డీకొండ అన్నయ్య భార్య విజయ, కుమారుడు డీకొండ నవీన్‌ను కింద కు తీసుకొని వచ్చారు. ఎందుకు తీసుకెళ్తున్నా రో చెప్పాలని అడిగినా వినకుండా జీపులో ఎ క్కించుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉద యం 5 గంటలకు వాకింగ్ వెళ్లిన అన్నయ్య ఇంటికి చేరుకోగానే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మున్సిపల్ సిబ్బంది పై ఫ్లోర్‌లో ఉన్న ఇంటి సామగ్రిని కిందకు దిం పారు. ఆపై కూల్చివేత మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే అన్నయ్య ఇద్దరు కూతుళ్లు వచ్చా రు. ఇంటిని కూల్చవద్దని అధికారులతో గొడవకు దిగారు. ఇల్లు కూల్చితే ఇక్కడే చచ్చిపోతామంటూ బెదిరించడంతో పోలీసులు వారి ని అదుపులోకి తీసుకున్నారు. ఉదయం 6 గంటలకు మొదలైన కూల్చివేత ప్రక్రియ మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగింది.

### సర్వే నంబర్ 40లో పర్మిషన్.. 42లో నిర్మాణం..!

2019లో సింగరేణి కార్మిక సంఘం నాయకుడు డీకొండ అన్నయ్య నస్పూర్ సర్వేనంబర్ 40/2లో 350 గజాల భూమిని పొనగోటి ప్రేమలత-గోపాల్‌రావు వద్ద కొనుగోలు చేశారు. ఇంటి నిర్మాణ కోసం మున్సిపల్ కా ర్యాలయంలో దరఖాస్తు చేశారు. అనుమతు లు రావడంతో ఆయన ఇంటి నిర్మాణాన్ని మొ దలుపెట్టారు. ఈయన పర్మిషన్ తీసుకున్న స ర్వే నంబర్ 40లో కాకుండా 42లో నిర్మాణం చేపట్టారని అధికారులు పేర్కొంటున్నారు. ఇ ది ఇల్లీగల్ అని, గతంలో అనేకసార్లు నోటీసు లు ఇచ్చామని, పట్టించుకోకపోవడంతో నిర్మాణాన్ని కూల్చివేస్తున్నామని అధికారులు అం టున్నారు. మరోవైపు బాధిత కుటంబ సభ్యు లు, బంధువులు మాత్రం ఇంటి నిర్మాణానికి అధికారులే పర్మిషన్ ఇచ్చారంటున్నారు. కట్టేటప్పుడు అడ్డుకోకుండా ఇప్పుడు కోట్లాది రూ పాయల భవనాన్ని కూల్చడం ఏమిటని ఏంట ని ప్రశ్నిస్తున్నారు. కూల్చివేతలకు సంబంధించిన నోటీసులు చూపించాలని అడిగినా అధికారులు స్పందించడం లేదంటూ మండిపడ్డా రు. పర్మిషన్లు ఇచ్చేప్పుడు అది సర్వే నంబర్ 42నా.. లేక సర్వేనంబర్ 40లో ఉందా అనే విషయం మున్సిపల్ అధికారులకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. కూల్చివేత జరుగుతున్న సమయంలో అక్కడికి వచ్చిన డీకొండ అన్నయ్య కూతుళ్లు, బంధువులు ఈ విషయాన్ని మీడియాతో చెప్పుకుంటూ బోరున విలపించారు. కాగా, కూల్చివేతల సమయంలో విధులకు ఆటంకం కలిగించారంటూ మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు డీకొండ అన్నయ్య, ఆయన భార్య, కుమారుడు, ఇద్దరు కూతుళ్లు సహా బంధువులైన మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జనం..

ఈ భవనం మంచిర్యాల కలెక్టర్ కార్యాల యం దారిలో ఉండడం.. సమీపంలోనే జాతీ య రహదారి ఉండడంతో జనం పెద్ద ఎత్తున గుమిగూడి తిలకించారు. మరోవైపు ఈ విష యం తెలుసుకున్న మంచిర్యాల, శ్రీరాంపూ ర్, సీసీసీ ప్రాంత ప్రజలు ఘటనా స్థలానికి పెద్ద సంఖ్యతో తరలివచ్చారు. హైడ్రా తరహాలో కూల్చివేత పర్వం కొనసాగడంతో అం దరూ ఆసక్తిగా చూశారు. దీంతో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఇది హాట్ టాపిక్‌గా మారిం ది. సర్వే నంబర్ 42లో అనుమతులు లేకుం డా ఇండ్లు నిర్మించుకున్న అక్రమదారుల్లో అలజడి మొదలైంది. ఇంత పెద్ద భవనాన్నే కూల్చివేశారంటే ఇంకెన్ని కూల్చివేతలు ఉంటాయోనని ఆందోళన చెందుతున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు కనుసన్నల్లోనే కూ ల్చివేత జరిగిందంటూ అక్కడికి వచ్చిన జనం చర్చించుకోవడం కనిపించింది. బీఆర్ఎస్ నే తల ఇళ్లనే టార్గెట్‌గా చేసి కూల్చివేతలు ఉంటాయంటున్నారు. మరోవైపు జనం పెద్ద సంఖ్య లో తరలిరావడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముగ్గురు సీఐలు ఆకుల అశోక్, మోహన్, నరేశ్‌తో పాటు ఐదుగురు ఎస్ఐలు సుగుణాకర్, సంతోష్, రాములు, సురేష్, ప్రసన్నతో పాటు పోలీస్ బలగాలను మోహరించి బందోబస్తు నిర్వహించారు.

### అక్రమంగా నిర్మించడంతోనే కూల్చివేత

సర్వే నంబర్ 42లోని ప్రభుత్వ భూమిలో డీకొండ అన్నయ్య అక్రమంగా ఇల్లు నిర్మించడంతోనే కూల్చివేశామని నస్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ తెలిపారు. డీకొండ అన్నయ్యకు సర్వేనంబర్ 40లో 350 గజాల భూమి ఉందని, దీనిపై మున్సిపాలిటీలో ఇంటి అనుమతుల కో సం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇల్లు మాత్రం సర్వేనంబర్ 42 ప్రభుత్వ భూమిలో నిర్మించారని తెలిపారు. స్థలం ఒకచోట ఉంటే.. మరోచోట ఇల్లు కట్టడంతో నిర్ధారణ కోసం తహసీల్దార్‌కు పంపించామన్నారు. రెండు సార్లు సర్వేచేసి ప్రభుత్వ భూమిలో భవనం నిర్మించినట్లు నిర్ధారించుకున్నాకే చర్యలకు ఉపక్రమించినట్లు చెప్పారు. మున్సిపాలిటీలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. అక్రమంగా ఇంటినిర్మాణం చేపట్టారని 2022 నుంచి అన్నయ్యకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. సర్వే నంబర్ 42 పరిధిలో మరో 60 నిర్మాణాలకు సంబంధించి నోటీసులు ఇచ్చామని, వారి నుంచి సరైన సమాధానం రాకపోతే కచ్చితంగా కూల్చివేతలు ఉంటాయని స్పష్టం చేశారు.

## మోత్కుపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం



కోట్ పల్లి సెప్టెంబర్ 20 (జనం రిపోర్టర్) : కోట్ పల్లి పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఈరోజు కోట్ పల్లి ఎస్ఐ స్రవంతి ఆధ్వర్యంలో మోత్కుపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం వారు కళాబృందం ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో భాగంగా మోత్కుపల్లి గ్రామస్తులు 150 మంది హాజరు కావడం జరిగింది ఆన్లైన్ మోసాలు అనవసరంగా 100 డయల్ చేయొద్దని ఫోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది .

## మానవ శరీరాన్ని భద్రపరచడం.

మనిషి చనిపోయాక.. ఈ కంపెనీల ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగుతాయి. మెదడు 'చనిపోకుండా'ప్రత్యేక పరికరాల ద్వారా ఆక్సిజన్, రక్తాన్ని సరఫరా చేస్తారు. శరీరాన్ని ఐసులో ఉంచుతారు. రక్తం గడ్డకట్టకుండా హెపారిన్ ఇంజెక్షన్ ఇస్తారు.. ప్లాంట్‌కు వెళ్లాక.. శరీరంలోని కణాలు ఫ్రీజ్ అయి దెబ్బతినకుండా ఉండటానికి వాటి నుంచి ద్రవాలను తీసేసి.. బదులుగా గ్లిజరాల్ బేస్డ్ రసాయనాన్ని ఎక్కిస్తారు (ఈ కంపెనీల్లో టుమారో బయో మాత్రం వాహనంలో ప్లాంటుకు తెస్తున్నప్పుడే ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని చెబుతోంది) తర్వాత శరీరాన్ని డ్రై ఐసులో -130 డిగ్రీల ఉష్ణోగ్రతకు వెళ్లేదాకా ఉంచుతారు.. అనంతరం లిక్విడ్ నైట్రోజన్ (-196 డిగ్రీలు) ఉన్న మెటల్ కంటైయినర్‌లో తలకిందులుగా వేలాడదీస్తారు. ఎందుకంటే.. ఎప్పుడైనా ప్రమాదవశాత్తూ లిక్విడ్ నైట్రోజన్ లీక్ అయినా సరే.. మన మెదడు భాగం ద్రవాల్లోనే సురక్షితంగా ఉంటుంది. మనమూ.. రెండు చేతులూ జేబులో పెట్టుకుని.. అలానడుచుకుంటూ వెళ్లిపోదాం.. ఇంత చెబుతున్నారు సరే.. ఇంతకీ ఇది సాధ్యమేనా అంటే.. సినిమాల్లోనే అయితే సాధ్యమే.

## దానిమ్మ జ్యూస్ గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం.

ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను శుభ్రం చేయడం ద్వారా రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది అధిక రక్తపోటు (బీపీ) నియంత్రణకు సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడంలో, ముఖ్యంగా అథిరోస్క్లెరోసిస్ (రక్తనాళాలు కట్టిపోవడం) వంటి పరిస్థితులను నివారించడంలో దానిమ్మ జ్యూస్ ఉపయోగపడుతుంది.

### రక్తపోటు నియంత్రణ

దానిమ్మ జ్యూస్‌లో ఉండే పొటాషియం, మరియు ఇతర పోషకాలు రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల రక్తనాళాల కట్టిపోవడాన్ని నివారించి, రక్తప్రసరణ సరిగ్గా జరిగేలా చేస్తుంది.

ప్రతిరక్షణ వ్యవస్థ మెరుగుదల

దానిమ్మలో విటమిన్ % అధికంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లు, వ్యాధులను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా చలికాలంలో సాధారణంగా వచ్చే జలుబు, దగ్గు, మరియు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో ఇది దోహదపడుతుంది.

చర్మ ఆరోగ్యం

దానిమ్మ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ %జ% అధికంగా ఉండటం వలన చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. చర్మంపై ముడతలు, వృద్ధాప్య లక్షణాలు తగ్గి, చర్మం సాఫ్ట్‌గా, తడి ఉండేలా చేస్తుంది. దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల చర్మ కణాలు పునరుత్పత్తి అవుతాయి, చర్మం కొత్తగా కనిపిస్తుంది.

. అందమైన జుట్టు

దానిమ్మ జ్యూస్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయి. ఈ జ్యూస్‌లోని విటమిన్‌లు మరియు ఖనిజాలు జుట్టుకు అవసరమైన పోషకాలను అందిస్తాయి, జుట్టు బలంగా మరియు కాంతివంతంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

. విషకర్మ సమస్యలకు పరిష్కారం

దానిమ్మ జ్యూస్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటం వలన అస్తిమా, ఆర్థరైటిస్ వంటి విషకర్మ (ఇన్‌ఫ్లమేషన్) సమస్యలను తగ్గిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కీళ్ల నొప్పులు తగ్గి, కీళ్లలో మెరుగైన కదలిక ఉంటుంది.

### . మధుమేహం నియంత్రణ

దానిమ్మ జ్యూస్ త్రాగడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలో ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి మంచిదే కాకుండా, రక్తంలో షుగర్ లెవెల్స్‌ని బాగా నియంత్రిస్తుంది. శరీరంలో ఇన్సులిన్ లెవెల్స్ సరిగ్గా ఉండటానికి ఈ జ్యూస్ తోడ్పడుతుంది.

### . హృదయ సంబంధ వ్యాధుల నివారణ

దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు హృదయ సంబంధ వ్యాధులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తనాళాలు కట్టిపోకుండా, హృదయ సంబంధ వ్యాధుల రిస్క్ తగ్గుతుందని పలు అధ్యయనాలు నిరూపించాయి.

### 10. శక్తివంతమైన శరీరం

దానిమ్మ జ్యూస్ తాగడం శరీరానికి శక్తిని పెంచుతుంది. ఇది శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడం ద్వారా కండరాలకు కావాల్సిన ఆక్సిజన్ మరియు పోషకాలను అందిస్తుంది, ఫలితంగా దైనందిన పనులు శక్తివంతంగా చేయగలగడం జరుగుతుంది.

### 11. పాచిక వ్యాధుల నివారణ

దానిమ్మ జ్యూస్ యాంటీ-బ్యాక్టీరియల్ మరియు యాంటీ-వైరల్ లక్షణాలు కలిగి ఉంటుంది. దీనివల్ల శరీరంలో పాచికలు, బ్యాక్టీరియా, మరియు వైరస్‌లను ఎదుర్కొనడంలో శక్తివంతంగా ఉంటుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇది రక్తపోటు, గుండె, చర్మం, జుట్టు, మరియు శరీరంలోని వివిధ వ్యవస్థల పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, జ్యూస్‌ని పరిమిత మోతాదులో తీసుకోవడం అవసరం, అధిక మోతాదులో తీసుకుంటే చక్కెర మోతాదులు పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సమాచారం సాధారణ జ్ఞానం మరియు సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే, ఇది వైద్య సలహాను ఏర్పాటు చేయదు. ఏదైనా ఆరోగ్య సమస్యలకు లేదా మీ ఆరోగ్యం సంబంధించిన ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు అర్హత కలిగిన ఆరోగ్య సంరక్షణ నిపుణుని సంప్రదించడం చాలా ముఖ్యం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com